తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
26.01.2025 | పేజీలు : 08
Follow :



## ఘనంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ఏర్పాట్లపై సుడా చైర్మన్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సమీక్ష**

**- హాజరైన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్.**

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):**వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని బ్రహ్మోత్సవాలలో అందరూ భాగస్వాములు కావాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని మార్కెట్ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గత ఏడు సంవత్సరాలుగా జరుగుతున్నాయని ఈ సంవత్సరం వచ్చే నెల ఫిబ్రవరి మాసం మూడవ తారీఖున ప్రారంభమై వారం రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందులో వర్గాలు రాజకీయాల జోలి రావద్దని అన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సాల పోస్టర్ ను ఆవిష్కరించారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, ఈవో సుధాకర్ గాని ఇతర అధికారులు గాని అందరికీ సమాచారం అందించే బాధ్యత ఉంటుందని దాన్ని విస్మరించవద్దని సున్నితంగా మందలించారు. ఈసమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బ్రహ్మోత్సవాలకు అయిదు లక్షల రూపాయలు ఇస్తున్నట్టు ప్రకటించారు. గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పురుమల్ల శ్రీనివాస్ చెరి లక్ష రూపాయలు ప్రకటించారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**పాత నేరస్తులపై నిరంతరం నిఘా**

**- వారు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి: ఎస్పీ అఖిల్ మహాజన్**

**వేములవాడ(జనంసాక్షి):** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు , సస్పెక్ట్స్ గా ఉన్న వారికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలే తప్ప తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శనివారం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

మిగతా 2లో..



## మిత్తీ మీరురుతున్న ఆగడాలు

**నడ్డి విరుస్తున్న వడ్డీ...**

**ఉపాధ్యాయులా?..వడ్డీ వ్యాపారులా?**

**సంబంధిత అధికారులతో పాటు పోలీసులు మౌనం !!!**



**బిచ్కుంద జనవరి (జనంసాక్షి)**

అత్యవసర పరిస్థితుల్లో తీసుకున్న డబ్బులు వడ్డీ మీద వడ్డీ కట్టలేక సామాన్య కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో వడ్డీ వ్యాపారులే గాకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులు సైతం చిట్టీల పేరుతోనో, ఆస్తులు తమ పేరుతో చేసుకునో వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రధానంగా జుక్కల్ నియోజకవర్గ పరిధిలో గల బిచ్కుంద మద్నూర్ మండలలలోని ఉపాధ్యాయ వర్గంలో దాదాపు 60 శాతం ఉపాద్యాయులు చిట్టి వ్యాపారం చేసుకుంటూ, పాఠశాల విధులకు దుమ్మాలు కొడుతూ ఆయారాం.. గయారాం అన్నట్లు చాప కింద నీరులా 3 పువ్వులు 12 కాయలు అన్నట్లు దర్జాగా వడ్డీకి చక్రవడ్డీ, భూ చక్ర వడ్డీ వేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమేననీ స్పష్టం అవుతోంది. ఉపాధ్యాయుల బ్యాంక్ ఖాతాలపై ఇన్కమ్ టాక్స్ అధికారులు ప్రత్యేక దృష్టి పెడితే వడ్డీ వ్యాపారం చేసే ఉపాద్యాయులు దొరికే అవకాశం ఉందని పలువురు అనుకుంటున్నారు. విద్యా బుద్దులు నేర్పే బడి పంతులు చిట్టీ వసూళ్ళకని రిజిస్టర్ లో దొంగ సంతకాలు చేసుకొని వడ్డీ వసూళ్లకు వెళ్లిపోతున్నారు. వాళ్ళు తిరిగి వచ్చేవరకు తోటి ఉపాద్యాయులు చూసుకుంటూ, వీరి వంతు రాగానే వాళ్ళు చూసుకుంటూ సకుటుంబం సపరివారం అన్నట్లు నడుస్తుంది వీరి యవ్వారం. సంబంధిత అధికారులతో పాటు పోలీసులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి జుక్కల్ నియోజకవర్గ ఉపాధ్యాయ వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,జనవరి 25(జనంసాక్షి) :** పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నూతనంగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, పాఠశాలల మరమ్మతు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులకు సంబంధించి అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య



ప్రణాళిక అధికారి రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. రెండు పడక గదుల ఇండ్ల వద్ద లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు మార్చి మొదటి వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని కూనారం రోడ్డు సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని మ సందర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అక్కడ మౌలిక వసతుల నిర్మాణ పనుల పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కూనారం రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వద్ద మౌలిక వసతుల కల్పన పనులు దాదాపు పూర్తయ్యాయని, చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏ.ఈ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 10 లోపు ఆర్మీ ప్రవేశ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి**

ఆర్మీ ప్రవేశ పరీక్షలకు శిక్షణ కోసం ఆసక్తి గలవారు ఫిబ్రవరి 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెలలో వెలువడే ఆర్మీ నోటిఫికేషన్ ను పురస్కరించుకుని స్థానిక యువతకు ఆర్మీలో ఉద్యోగం సాధించడానికి శిక్షణ నిమిత్తం అభ్యర్థులకు ఉచిత

మిగతా 2లో..



## నిజాల ప్రచురణలో 'జనంసాక్షి' ముందంజ

**'జనంసాక్షి' క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోట్ల లక్ష్మీకాంతరవు**

**నిజంసాగర్ (జనంసాక్షి):**ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వార్తాపత్రికలు నిలుస్తాయని జుక్కల్ ఎమ్మెల్యే కోట్ల లక్ష్మీకాంతరవు అన్నారు. శనివారం నాడు నిజాంసాగర్ మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనంసాక్షి పత్రిక 2025 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనంసాక్షి పత్రిక నిజాలను నిర్భయంగా రాస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పండరి,రాము రాథోడ్, అనీస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి..

**పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్..**

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని డీసీపీ, ఏసీపీ, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా యూ-1 కేసులు, గ్రేవ్ యూ-1 లాంగ్ పెండింగ్లో కేసుల పరిష్కారానికి ఎస్సీ,ఎస్టీ, యూ-1 కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పీఓసీఎస్ఓ కేసుల పరిష్కారం, ఎన్డీపీఎస్ యాక్ట్ కేసుల పెండింగ్ కేసులపై రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ శనివారం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ల వారిగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలన్నారు. దాని గురించి డీసీపీ, ఏసీపీ, సిఐల స్థాయిలో రివ్యూచేసి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి సిడి



ఫైల్ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు.
నమోదైన కేసులకు సంబంధించినటువంటి పెండింగ్లో ఉన్న ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్, పి ఎంఎ, డిఎన్ఏ, మెడికల్ సర్టిఫికెట్స్ ఎస్సీ,ఎస్టీ కేసులలో క్యాస్ట్ సర్టిఫికెట్స్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వచ్చేలాగా చూడాలన్నారు. ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలని,

మిగతా 2లో..



## విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేత

**కోనరావుపేట(జనంసాక్షి):**కోనరావుపేటలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన తల్లి తండ్రులు ఉపాధ్యాయుల సమావేశం శనివారం ప్రధాన ఉపాధ్యాయులు మదన్ లాల్ అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా కోనరావుపేట మండల విద్యాధికారి మురళి నాయక్ పాల్గొని విద్యార్థుల యొక్క ప్రగతి పైన ప్రసంగించడం జరిగింది . అదేవిధంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆడెపు రాజేశం ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల యొక్క కృషిని మెచ్చుకున్నారు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పీఎం శ్రీ పథకం కింద వచ్చినటువంటి దుస్తులను అలాగే టై బెల్ట్ ఐడెంటిటీ కార్డు లను పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్. భాస్కర్.రాము.వెంకటేష్ సంజీవ్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ శ్రీ రమేష్ రెడ్డి గారు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు దాదాపు 75 మంది పాల్గొన్నారు

## మాఘమ అమావాస్య జాతరకు ప్రభుత్వ విప్ ఆదికి ఆహ్వానం



**కోనరావుపేట(జనంసాక్షి):**29న నాగారం గ్రామములో నిర్వహించే మాఘమ అమావాస్య సందర్భంగా నిర్వహించే జాతర మహోత్సవానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఆహ్వానించడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి తప్పక హాజరు అవుతానని తెలపటం జరిగింది. ఆలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఓఎం గారిని ఆహ్వానించడానికి విచ్చేసిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పాల నాగభూషణం, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొమ్మెన భాస్కర రావు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దు0పేట నాగరాజు, కోశాధికారి సైండ్ల నాగరాజు, కీసరి శ్రీనివాసు, సూర ప్రశాంత్ గార్లు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ముస్తాబాద్ (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండలంలోని రాంరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పల్లె ఎల్లవ్వకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్‌రెడ్డి సీఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అతీతంగా అభివృద్ధి చెస్తామని అన్నారు. నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని మాట్లాడిన నేతలు.గత పది సంవత్సరాల కాలంలో ఎన్నడులేని విధంగా ప్రజా ఆరోగ్యంపై పెద్ద ఎత్తున ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజాప్రభుత్వం పేద మధ్య తరగతి సకల జనులకు న్యాయం చేకూరుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాళ్ల విజయ్ రెడ్డి ,సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, అన్నం శ్రీధర్ రెడ్డి మామిండ్ల ఆంజనేయులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి(జనంసాక్షి) :** రోడ్డు పై ప్రయాణించే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో ఆర్.టి.ఓ టి.రంగా రావు తో కలిసి పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలకు సంబంధించి సుప్రీంకోర్టు నుంచి కూడా మార్గదర్శకాలు ఉన్నాయని, ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం చాలా ముఖ్యమని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాల పట్ల ప్రజల నిర్లక్ష్య ధోరణి వీడాలని అన్నారు.ప్రతి సంవత్సరం దేశంలో జరిగే లక్షా 70 వేల ప్రమాదాలలో లక్షా 30 వేల ప్రమాదాలు రొడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం వల్ల నివారించవచ్చని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల దురదృష్టవశాత్తు ప్రమాదాలు జరిగినా ప్రాణాలు కాపాడుకోవచ్చు అని అన్నారు. రోడ్డు పై ప్రమాదాలు క్షణ కాలంలో జరుగుతాయని, వీటిలో చనిపోయే వారిలో 75 శాతం పైగా కుటుంబ పోషకులే ఉంటున్నారని, మన నిర్లక్ష్యం వల్ల మన కుటుంబాలు నష్టపోతున్నారని, ప్రతి ఒక్కరు రొడ్డు భద్రతా ప్రమాణాల పాటించాలని అన్నారు. రొడ్డు పై మనం బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. టి జంక్షన్ దగ్గర ఊర్లలో నుంచి మెయిన్ రోడ్డు కు వచ్చే సమయంలో ఒకటి రెండు సార్లు రొడ్డుకు ఇరు వైపులా చూసుకోవాలని, ఇతర వాహనాలనం ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ అధికారులు సిబ్బంది చే రోడ్డు భద్రత ప్రమాణాల ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్ పెక్టర్ ఎం. మధు, సంబంధిత ఆర్.టి.ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం**

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. ఓటర్ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి రంగారావు.జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

**ఎలిగేడు మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విజయరమణరావుభూమి పూజ**



ఎలిగేడు,జనవరి 25(జనంసాక్షి) : ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో 20 లక్షల రూపా యల తో నిర్మాణం చేపడు తున్న హెల్త్ సెంటర్ భవనం నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుభూమి పూజ చేసారు.అనంతరం నర్సాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 14లక్షల 50వేల రూపాయలతో నిర్మించిన గోదామును ప్రారంభించారు. లాలపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 19 లక్షల రూపాయలతో నిర్మించిన గోదామును ప్రారంభించిన అనంతరం లాలపల్లి గ్రామంలో ఎం ఎన్ ఈ ఆర్ జి ఎస్,నిధులు 10 లక్షల రూపాయలతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం నిర్మించిన గోదాములు నిర్లక్ష్యం చేయకుండా ఎరువులు,విత్తనాలు,క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచినట్లయితే రైతులకు ఖర్చులు తగ్గి లాభదాయకంగా ఉంటుందన్నారు. ఇప్పటికే లాలపల్లి గ్రామానికి దాదాపుగా నాలుగు కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ ప్రాంత రైతుల కోసం లాలపల్లి , సుల్తానాపూర్ గ్రామాల మధ్య పది కోట్ల రూపాయల నిధులతో గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. నాకు ఓట్లు వేసి గెలిపించిన రైతులు , ప్రజలు రుణం తీర్చుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి , డిసిఓ శ్రీ మాల , వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి , అమ్ముల రమేష్ , సుధాకర్ రెడ్డి , వేంకటేశ్వర్ రావు ,సంతోష్ రావు,పర్ష రాములు , తిరుపతి గౌడ్ , వెంకటేష్ , కుమార్ సహకార సంఘ డైరెక్టర్లు , సీఈవో విక్రమ్ ,మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు, గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి జాతర గోడ ప్రతిఆవిష్కరణ

వేములవాడ(జనంసాక్షి) నాగయ్యపల్లిలో ఈనెల 28 నుండి జరిగే శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి వారి జాతర గోడ ప్రతి (వాల్ పోస్టర్ )ను శనివారం వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ముందుగా ఏఎస్పి శేషాద్రిని రెడ్డిని రాజన్న కండువా కప్పి సన్మానించారు. రెండు రోజులపాటు జరిగే శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి జాతరకు రావలసిందిగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీని ఆహ్వానించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రొండి లక్ష్మణ్, బండి కొండయ్య, గుంటి కొముం య్యా, శెట్టి పెల్లి శ్రీకాంత్ ,బండి రజనీకాంత్, దయ్యాల అంజయ్య,వేముల వెంకటేష్, పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**నాగిరెడ్డిపేట(జనంసాక్షి):**బొల్లారం గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచ్ వీణా ధనుంజయ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ వీణ ధనుంజయ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా భావిస్తూ బొల్లారం గ్రామంలో నూతన సిసి రోడ్డును స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు మంజూరు చేయడం జరిగిందని,గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చంద్రకళ, ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,సీనియర్ నాయ కులు ధర్మవీర్,ప్రభుగౌడ్, ఉస్మాన్,ఆవుసుల రమేష్,గొల్ల సాయిలు,పండరి,దశరథం,అజార్ తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

వివిధ పోలీస్ స్టేషన్లలో నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీషీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. సి.ఐ లు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,ఎస్.ఐ లు రమేష్, మారుతి,పృథ్వీందర్ గౌడ్,అంజయ్య, అశోక్, ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి..

పాత నేరస్థులపై నిఘా ఉంచి జైలు నుండి రిలీజ్ అయ్యే వారి కదలికలపై పర్యవేక్షణ ఉండాలన్నారు.ఎన్‌బీడబ్ల్యుఎస్ ఎగ్జిక్యూట్ కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. రోడ్డు సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చైతన్యం కల్పించాలి.స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలి. ఈ చాలన్స్, రోడ్డు ప్రమాదలకు ప్రధాన కారణం అతి వేగం స్పీడ్ గన్‌తో అతివేగంతో ప్రయాణం చేసే వారికి జరిమానాలు విధించాలని సూచించారు. ఈ ఆన్‌లైన్ జూమ్ మీటింగ్‌లో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏసీపీ ట్రాఫిక్ నరసింహులు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్, ఏఓ శ్రీనివాస్, సిసి అర్‌బి ఇన్‌స్పెక్టర్ సతీష్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు, ఇన్‌స్పెక్టర్ అజయ్‌బాబు, కృష్ణ, శ్రీధర్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్‌ఐలు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, సిసి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

వసతి తో కూడిన శిక్షణను అందిస్తున్నామని, ఈ గొప్ప అవకాశాన్ని పెద్దపల్లి జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఆర్మీ ప్రవేశ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను జనవరి 26వ నుండి ఫిబ్రవరి 10 వరకు స్వీకరించడం జరుగుతుందని, పదవ తరగతి, ఆ పై చదివిన 17 1/2 నుండి 21 సంవత్సరాల లోపు వార పెద్దపల్లి జిల్లాకు చెందిన వారిని అర్హులుగా నిర్ణయించడం జరిగిందని అన్నారు.ఉచిత శిక్షణ సంబంధించి మరిన్ని వివరాలకై గ్రామ పంచాయితీ సెక్రటరీ లేదా సంబంధిత మండల పోలీస్ ఎస్.ఐ ను సంప్రదించాలని , ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8309435264, 8333044460 9573688952 నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మందకృష్ణతో దరువేసిన కొమ్ము బాలయ్య



ముస్తాబాద్ (జనంసాక్షి): ముస్తాబాద్ మండలం నుండి 22 గ్రామాల మాయ దండోరా అధ్యక్షులు కోమ్మెటరాజు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంద కృష్ణ మాదిగకు కొమ్ము బాలయ్య ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మందకృష్ణతో కాలు కాలు కలుపుతూ డబ్బు సైగంటూ దండోరా మోగింగి ఉత్సహపరిచారు.

## ఓటరు ప్రతిజ్ఞ చేయించిన తహాశీల్దార్



పెద్ద కొడప్గల్ జనవరి 25 (జనం సాక్షి): పెద్ద కొడప్గల్ మండలంలోని తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని తహాశీల్దార్ దశరథ్ సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు చాలా అమూల్యమైనదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొంది వినియోగిం చుకోవాలని సూచించారు. సిబ్బంది, గ్రామస్థులు, ఉన్నారు.



## క్రీడల నిర్వహణకు ఆర్థిక సాయం అందజేత

**ముస్తాబాద్ (జనంసాక్షి):**ముస్తాబాద్ మండలం నామాపూర్ హైస్కూల్లో ఆదర్శ ముదిరాజ్ సంక్షేమ సంఘం యూత్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే పురస్కరించుకొని ఆటల పోటీల నిర్వహణకు, బహుమతుల కొరకు సంఘం తరఫున రాజన్న సిరిసిల్ల ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్, నిమ్మల దేవయ్య, చీకొటి శేఖర్, నర్సన్న చేతుల మీదుగా రూ. 5వేలు అందజేశారు. నామాపూర్ ఆదర్శ ముదిరాజ్ సంక్షేమ సంఘం సభ్యుడు అయిన నిమ్మల కృష్ణ , ఉదార స్వభావంతో రూ. 5 వేల అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చీకోటి నర్సింలు, యూత్ ప్రెసిడెంట్ చీకోడ్ శేఖర్, కార్యదర్శి చీకట్ల శ్రీనివాస్, కమిటీ నంబర్స్ నిమ్మల దేవయ్య కోశాధికారి నిమ్మల రాజు కాంగ్రెస్ యూత్ నాయకుడు దుద్దెడ భాను ప్రసాద్, దుద్దెడ పరుశరాములు, గొడుగు రంగయ్య, నిమ్మల గోపాల్, నిమ్మల నాగరాజు దాసరి సాయి పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం : తాసిల్దార్ సురేష్



**ముస్తాబాద్ జనవరి 25(జనంసాక్షి)**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని,ఓటు హక్కును వినియోగించుకోవడం మన అందరి బాధ్యత అని తాసిల్దార్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం విద్యార్థులతో ర్యాలీ ప్రజా ప్రతినిధులు అధికారులు,సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈసందర్భంగా తాసిల్దార్ ఆర్ సురేష్ మాట్లాడుతూ దేశంలో18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు.ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బీరయ్య, ఎంఈఓ రాజిరెడ్డి, భూమేష్, ఆర్ఐ రఘు, సురేష్ పంచాయతి కార్యదర్శి రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, తోట ధర్మేందర్, మాజీ ఎంపిటిసి గజ్జల రాజు, ఉచిడి బాల్ రెడ్డి, భాను, ప్రభుత్వ ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

## సబ్ సెంటర్‌ను సందర్శించిన కేంద్ర వైద్య బృందం

ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని బొప్పాపూర్ సబ్ సెంటర్‌ను శనివారం సేషనల్ హెల్త్ మిషన్ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ (జనాభా పరిశోధన కేంద్ర బృందం) సభ్యులు సందర్శించారు. ఆసుపత్రిలో నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా అమలు అవుతున్న కార్యక్రమాలపై మండల వైద్యాధికారిణి సారియా అంజుమ్, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల సేవలను, పలు రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్శనలో కేంద్ర బృందం నుండి డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్, డాక్టర్ థాంగ్, మండల వైద్యాధికారి సారియా అంజుమ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రదీప్ కుమార్, డా. ఇ. బాబు, డాక్టర్ రఘు, డాక్టర్ ఓంకార్, డిపిఎం కార్తీక్, రాజేందర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# టాటా లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహన ర్యాలీ

**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక అడ్డగుంటపల్లి ఆర్యవైశ్య భవనం నుండి టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో ఇన్సూరెన్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డి సౌజన్యంతో సుమారు 100 మంది టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లీడర్లు, ఏజెంట్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అడ్డగుంటపల్లి ఆర్యవైశ్య భవనం నుండి ఈ ర్యాలీని జిల్లా ఆపోప అధ్యక్షులు కొమురవెల్లి సుధాకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేణుశెట్టి నటరాజశేఖర్, చేతులమీదుగా జెండా ఊపి ఈ అవగాహన ర్యాలీని ప్రారంభించారు ముఖ్యఅతిథిగా రామగుండం క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్రావు, ఐఎంఏ రామగుండం అధ్యక్షులు డాక్టర్ క్యాస శ్రీనివాస్, లైన్స్




క్లబ్ సభ్యులు కోలేటి శ్రీనివాస్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్, టెంట్‌హౌస్ అధ్యక్షులు లింగమూర్తి,ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ పాల్గొన్నారు.అలాగే ట్రాఫిక్ ఎస్ఐ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ వీరస్వామి, చంద్రశేఖర్, ఆదర్శకుమార్, వర్మ, లీడర్ శాంతి, సృజన్, శ్రీకాంత్, రాజు, రామ్మూర్తి, విక్రమ్, అనిల్, చంద్రప్రకాష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి):**

ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు షేక్ మహబూబ్ మాట్లాడుతూ నెల రోజుల క్రితం సింగారం గ్రామానికి చెందిన బొమ్మడి తనుష్ అనారోగ్య రీత్యా ఆసుపత్రిలో డబ్బులు పెట్టి చిక్సిత చేసుకోవడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఆ చికిత్స లేకపోవడంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి కింది 24వేల రూపాయలు మంజూరు చేయగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందించడం జరిగిందన్నారు. చెక్కు పంపిణి చేసిన వారిలో మహబూబ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు షేక్ గఫర్, యసరవేణి దేవయ్య, గొల్లపల్లి మల్లేశం, గోనె నాగరాజులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్‌జీ-1 ఉత్తమ ఉద్యోగులు..

గోదావరిఖని, జనంసాక్షి :

సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో ఉత్తమ ఉద్యోగులను జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ శనివారం ప్రకటించారు.జీడీకే.1 అండ్ 3 ఇంక్లయిన్‌లో సపోర్ట్‌మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న గన్నర్ల చంద్రయ్య, జీడీకే.1,3వ గనిలో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న బొమ్మక జగదీష్, జీడీకే.2,2ఏ గనిలో ఎస్‌డీఎల్/ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్ మాటూరి యాదయ్య,2,2ఏ గనిలో ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి యాకూబ్‌పాషా, జీడీకే.11వ గనిలో జంబోడ్రిల్ ఆపరేటర్‌గా లక్కం రాజు, జీడీకే.11వ గనిలో ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బండారి శ్రీనివాస్, జీడీకే.ఓసీపీ-5 ఉద్యోగి కల్లెబోయిన శ్రీనివాస్, జీడీకే.ఓసీపీ-5 జనరల్ మజ్దూర్ ఉద్యోగి నల్లి రాజేశం ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారని జీఎం లలిత్‌కుమార్ తెలిపారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం (26.01.25) స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉదయం ముఖ్యఅతిథులు ఆర్‌జీ-1 ఏరియా జీఎం లలిత్‌కుమార్ చేతులమీదుగా వీరికి సన్మాన కార్యక్రమం నిర్వహించనుంది.

బెస్ట్ సింగరేణియన్ ఉద్యోగులు:

సింగరేణి ఆర్‌జీ-1ఏరియాకు చెందిన బెస్ట్ సింగరేణియన్ ఉద్యోగులుగా ఎస్‌డీఎల్/ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్‌గా జీడీకే.1,3వ గనిలో విధులు నిర్వహిస్తున్న బూక్యా శంకర్, బెస్ట్ ఆఫీసర్‌గా జీడీకే.11వ గని ఏజంట్ చిలుక శంకర్ ఎంపికయ్యారని జీఎం పేర్కొన్నారు.వీరిని ఆదివారం కొత్తగూడెంలో జరిగే గణతంత్ర వేడుకల్లో సింగరేణి సీఎండీ బలరాం చేతులమీదుగా సన్మానించనున్నారని జీఎం పేర్కొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నిజంసాగర్ జనవరి 25 (జనంసాక్షి)

నిజం సాగర్ మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు 45 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను శనివారం నాడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పంపిణీ చేశారు.పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, నాయకులు ప్రజాపండరి, అనిస్ పటేల్, తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, ఆర్ ఐ సాయి బాబా, మల్లూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి, గొల్ల హనుమాన్లు బుడిమే శ్రీనివాస్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం.



ఆర్మూర్ (జనంసాక్షి):ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మార్ గార్డెన్ లో నారాయణ విద్యాసంస్థల మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ ను ఘనంగా నిర్వహించారు.ఆర్మూర్, నిజామాబాద్,బైంసా,నిర్మల్,అదిలాబాద్ జిల్లాలకు చెందిన నారాయణ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. బి చైత్రిక కె శ్రేష్ట మొదటి బహుమతులను అందు కున్నారు. సిహెచ్ నిత్య జే నమన్ రెండవ బహుమతులను అందు కున్నారు. పి.తాన్వి మూడవ తరగతి, జె. అపేక్ష ఏడవ తరగతి మూడవ బహుమతులను అందు కున్నారు.పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణారెడ్డి, ఏజీఎం శివాజీ,నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్స్ రజిని, జ్యోష్న, సుమలత, హర్షవర్ధిని, ప్రభ, కోఆర్డినేటర్లు నరేష్, హసీనా, కల్పన, హెచ్ఆర్ దుర్గాప్రసాద్, రవితేజ, లక్ ప, న్యాయ నిర్ణేతలు లక్ష్మారెడ్డి, అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సమావేశానికి తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**నాగిరెడ్డిపేట,జనవరి 25 (జనంసాక్షి)**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సన్నాహక సమావేశానికి మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా ఉమ్మడి జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరై సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపుమేరకు నాగిరెడ్డిపేట్ మండల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున డప్పుల చెప్పులతో జై మాదిగ అంటూ నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కుంటోల్ల యాదయ్య,మండల అధ్యక్షులు తోట సాయిలు,కర్రె బాగాని దావీదు,అక్కముల్ల సురేందర్,కుంటోల్ల రాజు, మిద్దింటి సామెల్,నల్లరవి, రాజుపేట సాయిలు,బంధంల అశోక్,లింగమొల్ల ఉషయ్య, పోసాని రాజయ్య,లక్ష్మణ్,బుర్రె ప్రవీణ్ తదితరులు తరలి వెళ్లారు.






## జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ..

**గోదావరిఖని, జనంసాక్షి :** జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ అండ్ పొలిటికల్ సైన్స్ విభాగం వారు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్తంగా కళాశాలలో ఓటర్ల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓఝా అధ్యక్షత వహించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి బిఎల్ఓ సూపర్‌వైజర్ సుమలత పాల్గొన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ప్రజలకు ఓటు అనేది అత్యంత విలువైన పదునైన ఆయుధం రాజ్యాంగ ప్రసాదించిందని చెప్పారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఏ.సాంబశివరావు, డాక్టర్ డి.కిరణ్మయి, డాక్టర్. ఎం.నరేష్, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ రామకృష్ణ, సీనియర్ అధ్యపకులు పి.సవిత, డాక్టర్ శారద, డాక్టర్ శంకరయ్య, పి.శ్రీదేవి, డాక్టర్ అజయ్‌కుమార్, వి.ఆంజనేయులు,డాక్టర్ సురేష్, డాక్టర్ బి.నరేష్, డాక్టర్ స్రవంతి, ఎస్.సమత, కె.అరుణ, డాక్టర్ రవీందర్, పి.ఉషారాణి, అద్యపకేతర సిబ్బంది కె.శ్రీనివాస్, శ్రీలత, సతీష్, జలజా, కలీం, షకూర్, అరవింద్, సాయిరామ కృష్ణ, శంకరయ్య, భాగ్యలక్ష్మి, కోటేశ్వరరావు, అరుణ, నాగమణి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికకు సకాలంలో రక్తం అందజేసిన పిన్సిపాల్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో సాత్విక అనీమియా వ్యాధితో బాధపడుతుండడంతో అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలును సంప్రదించడం తో వారికి కావాల్సిన రక్తాన్ని విజన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ గౌడ్ సహకారంతో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి మానవతా దృక్పథంతో రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని,మనం ఎప్పుడైతే ఇతరులకు సహాయం చేస్తామో మనకు ఆపద ఎదురైనప్పుడు ఎవరో ఒకరు ఒకరు సహాయం చేయడానికి రావడం జరుగుతుందన్నారు. సకాలంలో రక్తాన్ని అందజేయకపోతే ప్రాణాలను కూడా కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు,గతంలో తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేయడమే కాకుండా శనివారం ఆపదలో ఉన్న బాలికకు సకాలంలో రక్తాన్ని అందజేసిన ప్రిన్సిపాల్ నరేందర్ గౌడ్ కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి ఫోన్ చేసి సంప్రదించాలని అన్నారు.



## కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి

### పలు అభివృద్ధి పనులకు
### ప్రభుత్వ విప్ ఆది శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**వేములవాడ(జనంసాక్షి):**వేములవాడ మున్సిపలిటీలో విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి లో మరికొద్ది రోజుల్లోనే ఒక కోటి 54 లక్షల రూపాయలతో సెమీ అర్బన్ ఆస్పత్రి నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం శాత్రాజ్ పల్లి లో 57 లక్షల రూపాయలతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా 36 లక్షల రూపాయలతో నిర్మించిన వైకుంఠధామం ప్రారంభించారు. అనంతరం 15 లక్షలతో బస్టాండ్ సుందరీ కరణ, ఆరు లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రోజు, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బింగి మహేష్, స్థానిక కౌన్సిలర్లు సంఘ హనుమవ్వ, జయ - సలీమ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ కాంగ్రెస్ పార్టీ నేతలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విలీన గ్రామాలపై నిర్ణయం మీదే

### ఆయా గ్రామాల ప్రజలకు సూచించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, జనవరి 25 (జనం సాక్షి)**వేములవాడ మున్సిపల్ విలీన గ్రామాలపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ క్లారిటీ ఇచ్చారు. గత కొంత కాలంగా విలీన గ్రామాల ప్రజలు మున్సిపల్ నుండి తొలగించాలని పదే పదే విన్నవించగా శనివారం శాత్రాజ్ పల్లి లో జరిగిన ఓ కార్యక్రమంలో తెలిపారు. గ్రామస్తులంతా ఒకే మాటపై ఉంటే తప్పకుండా గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. కానీ గ్రామస్తులు కొందరు మున్సిపల్ నుండి తొలగించాలని మరికొందరు విలీనం చేయాలని కోరడంతో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నామని తేల్చి చెప్పారు. మున్సిపాలిటీలో విలీన గ్రామమైన అయ్యోరుపల్లి గ్రామస్తులు 100% మాకు గ్రామపంచాయతీ కావాలని కోరడంతో వారికి పంచాయితీ ఏర్పాటు చేసే విధంగా పనిచేస్తున్నామని గ్రామస్తులతో వివరించారు.

## విద్యార్థిని బడిలో చేర్పించిన సీఆర్పీటీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**

బడి బయట పిల్లల సర్వేలో భాగంగా రామగుండం మండల విద్యాధికారి చంద్రయ్య ఆదేశాల మేరకు బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని పిల్లలు చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని రామగుండం సిఆర్పి గౌస్ అవగాహన కల్పించారు. ఈ మేరకు శనివారం రామగుండం మండలంలోని హౌసింగ్‌బోర్డ్‌కాలనీలో బడి బయట పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో నాలుగవ తరగతి చదివి బడి మానేసి ఇంటి వద్దనే ఉంటున్న నవాజ్ అనే విద్యార్థిని గుర్తించి రామగుండం ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా విద్యను అభ్యసించాలని, అందుకు ప్రభుత్వం కల్పించిన ఉచిత విద్యను పొంది ఉన్నత విలువలతో భవిష్యత్తులో మంచి స్థానంలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రయ్య, సిఆర్పి గౌస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసవి, ఉపాధ్యాయులు, రఘుబాబు, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



## రూ.3 కోట్ల అభివృద్ధి పనులు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం కార్పొరేషన్ 30వ డివిజన్ సీతానగర్‌లో రూ.3 కోట్ల అభివృద్ధి పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం ఉదయం ప్రారంభించారు .ప్రారంభ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ, మేయర్ బంగి అనిల్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ. 3 కోట్లతో 30వ డివిజన్ సీతానగర్‌లో రోడ్డు, వాటర్ యూజీడి, వినాయక మండపం దగ్గర యూజుడి, రోడ్డు, మల్లికార్జున్‌నగర్‌లో బ్రిడ్జి, అంబేద్కర్‌నగర్‌లో అంబేద్కర్ భవన్, రెల్లి వాడలో యూజుడీ ప్రారంభించామన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు కూడా అధైర్య పడవద్దని, ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని ఎమ్మెల్యే ఠాగూర్ పేర్కొన్నారు. రామగుండంలో విద్యుత్ పవర్‌ప్లాంట్ ను త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని,



ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా బండల బాబు ప్రాజెక్ట్‌లోకి నీరు అందించి ఆ ప్రాంతం రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ఇంచార్జ కమిషనర్ అరుణశ్రీ, మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాగూర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.



## దశలవారీగా పోరాటలకు సిద్ధమవుదాం

### - మా ఇల్లు మాకు కావాలనే నినాదంతో మొదలు
### - జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్

హుజురాబాద్, జనవరి 25 (జనంసాక్షి) :జర్నలిస్టుల ఇళ్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు తప్పవని, ఇళ్ల స్థలాలను కాపాడుకునేందుకు దసలవారీగా పోరాటాలకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందని టి యు డబ్ల్యు జె ( ఐజేయు) జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరు శేఖర్ పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నగునూరి శేఖర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇళ్ల స్థలాల పూర్తిస్థాయి కేటాయింపు కోసం పలుమార్లు కాంగ్రెస్ నాయకులతోపాటు ప్రజాప్రతినిధులకు, మంత్రులకు వినతి పత్రం అందించి నా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. టీ యుడబ్ల్యు పోరాటాలకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, మన హక్కుల కోసం మరోసారి పోరాట బాట తప్పదని అన్నారు. స్థలాల కోసం మొదటగా సోమవారం నుంచి దశల వారి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. మొదటిరోజు ఎంఆర్ఓకి వినతి పత్రం అందించడం తోపాటు మిగతా అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అప్పటికి స్పందించకపోతే నిరసన కార్యక్రమాలతో పాటు దీక్షలు చేపడతామని, అంతటితోను సమస్య పరిష్కారం జరగకుంటే ఆమరణ దీక్ష వరకు కూడా వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు నంబి భరణి కుమార్, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ కన్వీనర్ ధర్మారెడ్డి, కో- కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సుద్, జిల్లా ఉపాధ్యక్షులు నంబి భరణి కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుక మారి సత్యరాజ్, వేల్పుల సునీల్, సీనియర్ జర్నలిస్టులు ఆంజనేయస్వామి, కోరం సుధాకర్ రెడ్డి, మామిడి రవీందర్, కిరణ్ కుమార్ ?టు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు హుజురాబాద్ నుంచి జిల్లా కార్యవర్గానికి ఎన్నికైన నాయకులను ప్రెస్క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ఓటు హక్కునుప్రతి ఒక్కరు కలిగి ఉండాలి..

రామగుండం, జనంసాక్షి :దేశంలోని ప్రతి ఊరుడు వజ్రాయుధం లాంటి ఓటు హక్కు కలిగి ఉండాలని. అంతర్గాం తహసీల్దార్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూం రవీందర్ పటేల్ అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని. అంతర్గాం మండలకేంద్రంలో శనివారం ఓటర్ల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. .సీనియర్ సిటీజన్స్. ఓటు హక్కు పొందిన యువకులను ఆయన చేతులమీదుగా శాలువాతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఉరిమెట్ల రాజలింగం. డీటీ సతీష్ రావు. ఆర్ఐ లు శ్రీమాన్. రమేష్. అంగన్వాడీ టీచర్ల సంఘం మండల అధ్యక్షురాలు పెండ్యాల విమల. రేషన్ డీలర్లు. ప్రజలు పాల్గొన్నారు



## 'జనంసాక్షి' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కేడిసిసి డైరెక్టర్

మేడిపల్లి(జనంసాక్షి):మండలంలోని పోరుమళ్ళ ఎక్స్ రోడ్డు వద్ద జనంసాక్షి క్యాలెండర్ జిల్లా బ్యూరో తుమ్మనపల్లి మారుతి సమక్షంలో కేడీసీసీ డైరెక్టర్, మేడిపల్లి ఫ్యాక్స్ చైర్మన్ మిట్టపల్లి రమేష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిష్పక్షపాతంగా వెలికి తీసి వార్తలను ప్రచురించడంలో జనం సాక్షి ముందంజలో ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల రిపోర్టర్ మాదం మహేష్ యాదవ్, పోరుమల్ల మాజీ సర్పంచులు తోకల రవీందర్, వీరబత్తిని ఆంజనేయులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ హైమద్, సత్యం, గణేష్ పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్



మల్లాపూర్ జనవరి 25(జనంసాక్షి)మల్లాపూర్ మండలం లో సిడిఎఫ్ నిదలు నుండి మల్లాపూర్, గొర్రెపల్లి, వేంపల్లి, రేగుంట, సాతారం, గుండపల్లి, చిట్టాపూర్ గ్రామాలలో 48.50.000 రూపాయలు వివిధ అభివృద్ధి పనులుకు శనివారం శంకుస్థాపన , భూమిపూజ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడ నర్సింగరావు సి డి ఎఫ్ నిధుల నుండి మంజూరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వంలో రానున్న రోజుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసి ఇందిరమ్మ కలలు కన్నా రాజ్యంగా తీర్చిదిద్దడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రజలు ఘనంగా అభినందిస్తున్నారు, అలాగే జువ్వాడి నర్సింగరావు కు ఊరురా నీరజనం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతిరెడ్డి గారు, ఏఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య, వలీ ఎంపిపి నల్ల రాజన్న, పుంద్ర శ్రీనివాస్, నల్ల బాపు రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, మరిపెల్లి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల కిరణ్, ఎడ్ల సురేష్, గొండ రాజేందర్, రాఘవులు, నూతిపెల్లి రాజాం మాజీ ఎంపిటిసి లు గుర్రాల శ్రీనివాస్ గున్నాల శ్రీనివాస్ సాతారం గ్రామ శాఖ అధ్యక్షులు పోతవేణి కిషన్, జంగముత్యం బడే రాజశేఖర్ , ఎర్ర అశోక్ ,ప గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

మల్లాపూర్ ,జనవరి 25(జనంసాక్షి)మండలంలోని సిరిపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ పెట్రోల్ బంక్ పునఃప్రారంభం శనివారం ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం బద్దం అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు సమావేశంలో ఏజెండాలపై తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దూలూరి సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## 11వ వేజ్‌బోర్డులో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ సమస్యను పరిష్కరించండి..

### - పెండింగ్‌లో ఉన్న పీపీఓ కాఫీలు ఇవ్వాలి..
### - సీఎంపీఎఫ్ కమీషనర్‌తో మాట్లాడిన కవ్వంపల్లి స్వామి..

గోదావరిఖని, జనంసాక్షి :సింగరేణిలో పదకొండవ వేజ్‌బోర్డులో రిటైర్డ్ ఉద్యోగులకు రావలిసిన..సవరించిన పెన్షన్, పెరిగిన అరియర్స్ చెల్లించాలని, అదేవిధంగా వితంతు పెన్షన్ పొందేందుకు పెండింగ్‌లో ఉన్న పెన్షన్ పేమేంట్ ఆర్డర్ కాఫీలు వెంటనే ఇవ్వాలని శనివారం గోదావరిఖని సిఎంపిఎఫ్ కమీషనర్ పచౌరి తో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి ఫోన్‌లో మాట్లాడగా, కమీషనర్ ఫోన్‌లో మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు 2900 వరకు ఉన్నారని, వారికి ఫిబ్రవరిలో పెరిగిన పెన్షన్ అరియర్స్‌తో పాటు సవరించిన పెన్షన్ చెల్లించేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారని స్వామి పేర్కొన్నారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులు..మరణించిన వారి భార్యలకు పెన్షన్ పొందేందుకు పెండింగ్‌లో ఉన్న పెన్షన్ పేమేంట్ ఆర్డర్ కాఫీలు ఇంత వరకు ఇవ్వలేదని, దీని వల్ల వారు సకాలంలో పెన్షన్ పొందలేకపోతున్నారని, వారు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలుపగా వాటిని కూడా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని కమీషనర్ పేర్కొన్నారని ఆయన తెలిపారు.



# ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధి పత్రికలు

◆ జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ ◆ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు



**మల్లాపూర్, జనవరి25(జనంసాక్షి):** మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి కృష్ణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్యలఆధ్వర్యంలో జనం సాక్షి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక జనంసాక్షి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా మాట్లాడుతూనేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమై నది సమాజానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రికలకు స్వచ్ఛ చాలా ముఖ్యమని వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు పత్రికలకు స్వచ్ఛ ఉండాలని అన్నారు. అలాగే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక జనం సాక్షి ఎవరికి భయపడకుండా నిర్భయంగా వార్తలు వాస్తు జనంసాక్షి పత్రిక ప్రజలకు చేరువ అవుతుందన్నారు. ప్రజలందరి ఆదరాబి మానాలతో పత్రిక రంగంలో నూతన ఒరవడితో అనదికాల ంలోనే విశ్వసనియమైన సమాచారాన్ని రాజకీయాలకు అతీతంగా వార్తలలో కానీ, ఎన్నికల సర్వేలలో గల్లి నుండి డిల్లీ వరకు ఎన్నికల ఫలి తాలు అచ్చు గుద్దినట్లు పక్కా సమాచారం అందిస్తారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల సమస్యల్ని వెలికితీసే పత్రిక అని, ఎవరి పంతన పాడకుండా నిజాలు నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తారని అన్నారు. పత్రికల్లో జనం సాక్షి పత్రిక ఒకటి తెలిపారు. జనంసాక్షి పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లోజగిత్యాల జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, మల్లాపూర్ ఏఎంసి చైర్మన్ అనితడుపుల పుష్పలత నర్సయ్య, నల్ల రాజన్న మాజీ ఎంపీపీ, పుంద్ర శ్రీనివాసరెడ్డి మండల అధ్యక్షులు, మరిపెల్లి మల్లయ్య ,కోటగిరి ఆనంద్ గౌడ్ ,నల్ల బాపురెడ్డి, మిట్టపల్లి జీవన్ రెడ్డి , ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడు చౌడర శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు గున్నాల శ్రీనివాస్ గుర్రాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతవేణి కిషన్ గౌడ్, దేవతి ముత్యం , బడే రాజశేఖర్ ఎర్ర అశోక్, సుద్దాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలి

◆ ప్రైవేటు ఓబి కంపెనీ వద్ద యువతతో కలిసి కాంగ్రెస్ నాయకుల ఆందోళన





**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగరేణి ఏరియా ప్రభావిత గ్రామాలైన సుందిల్ల,ముస్త్యాల చందనాపూర్, సింగిరెడ్డి పల్లె గ్రామాల నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని శుక్రవారం అర్జీ టూ ఏరియా ఓ సి పీ త్రీ లో సింగరేణి ఓబీ పనులు నిర్వహిస్తున్న ఆర్.వి.ఆర్ ప్రవేట్ కంపెనీని ప్రభావిత గ్రామాల కాంగ్రెస్ నాయకులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున చేరుకొని ఆర్.వి.ఆర్ కంపెనీని శనివారం ముట్టడించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సింగరేణి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన గ్రామాల నిరుద్యోగ యువతకి 80 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని,ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలు పాటించకుండా ప్రవేట్ ఓబి పనులు నిర్వహిస్తున్న యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ స్థానికులను పక్కనపెట్టి సంబంధంలేని దూర ప్రాంతాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేస్తున్నాయని, గతంలో మంథని అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో ఓబి పనులు నిర్వహిస్తున్న ఆర్.వి.ఆర్ యాజమాన్యాన్ని మర్యాద పూర్వకంగా శాంతియుత వాతావరణంలో కలవడం జరిగిందని,కానీ ఆర్.వి.ఆర్ కంపెనీ యాజమాన్యం వారం, పది రోజులు,అంటూ కాలయాపన చేస్తూ మభ్యపెడుతూ వస్తుందని అన్నారు. కనీసం ఇప్పటికైనా ఓబీ పనులు నిర్వహిస్తున్న యాజమాన్యాలు సింగరేణి ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లేని యెడల సమస్య తీవ్రతను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి ఓబీ నిర్వహణ పనులు అడ్డుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర రావు,సుందిల్ల,ముస్త్యాల గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సురేష్,ఎన్ ఎస్‌యుఐ నాయకుడు ఈగ ప్రశాంత్,సుందిల్ల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముస్కుల నరేందర్ రెడ్డి, గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్, కొరకొప్పుల సత్యం గౌడ్, ప్రభావిత గ్రామాల కాంగ్రెస్ నాయకులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యరత్న అవార్డు గ్రహీతకు కళాధర్ రెడ్డి కు సన్మానం




**మంథని, (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈరోజు కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్ మరియు మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశంలో మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద.భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక నాయకులు, దేశ భక్తుడు, మాటలతో మంత్రముగ్దులను చెయ్యగలిగే గొప్ప వక్త. బ్రతికింది కేవలం 39 సంవత్సరాలే కానీ మరొక 1000 సంవత్సరాలు గడిచిన కూడా చెరిగిపోని ముద్ర వేశారు. అలాంటి మహనీయుడి గురించి నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి దానికి సహకారం అందించిన పిల్లల తల్లిదండ్రులకు, పాఠశాల యజమాన్యానికి ప్రతి ఒక్కరికి లయన్స్ క్లబ్ తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఇటీవల బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా విద్యారత్న అవార్డు అందుకున్న విద్య సంస్థ నడిపి ఎంతోమంది పిల్లలకు భవిష్యత్తును ఇచ్చిన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డికి రావడం సంతోషకరమని తెలుపుతూ స్కూల్ యాజమాన్యంతో కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, ప్రెసిడెంట్ ఆలస్కులు యజమాన్యం శ్రీనివాస్, అనిల్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# సభ విజయవంతం చేయాలి : దొబ్బల వేణుగోపాల్



**రాయికల్ జనవరి 25(జనంసాక్షి):** రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దొబ్బల వేణుగోపాల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదిన గౌరవశ్రీ మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం గురించి వివరించడం జరిగింది రాయికల్ మండలంలోని ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు అందరూ కలిసి వచ్చి ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పుల వేయి గొంతులు ప్రోగ్రాన్ని విజయవంతం చేయాలని పిలుపును ఇచ్చారు. అలాగే కొత్తపేట గ్రామ కమిటీ వేయడం జరిగింది గ్రామ అధ్యక్షుడుగా అంతడుపుల రాజం ఉపాధ్యక్షుడుగా కట్కూరి మల్లేష్ ప్రధాన కార్యదర్శిగా ధరురి లింగం కార్యదర్శిగా జంగిలీ చందు లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం లోజంగిలి చందు అంతడుపుల గంగారాం దరూరి శంకర్ అందే గంగారాం, నక్క రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బెక్కెం వెంకటేష్,ప్రచార కమిటీ సభ్యులు కండ్లపెల్లి నరేష్, మరియు కొత్తపేట గ్రామ మాదిగ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు



**ముత్తారం, జనవరి 25(జనంసాక్షి) :** ముత్తారం మండల కేంద్రంలో ప్రభుత్వం కళాశాలలో ఎన్ సిసి కోఆరినేటర్ జంగపెల్లి రాజేశం ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం రోజున కళాశాలలో తహశీల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, డిప్యూటీ తహశీల్దార్ షఫీ, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కేఎల్ఎన్ రావు ,సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్ ఆర్ఐలు శ్రీధర్, రాజబాబు, రెవెన్యూ సిబ్బంది గ్రామపంచాయితీ కార్యదర్శి నరేష్, పారుపల్లి కార్యదర్శి రవీందర్, జూనియర్ కళాశాల అధ్యాపకులు,ఎన్ సిసి వాలంటీర్లు సంయుక్త కలసితమ ప్రాథమిక హక్కు అయిన ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కళాశాల నుండి అడివిశ్రీరాంపూర్ చౌరస్తా వరకు ఓటు హక్కు గురించి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికలలో ఓటును డబ్బుకు అమ్ముకోకుండా, సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ, పంచాయితీ రాజ్ శాఖ, బిఎల్‌వోల తోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్‌లో వైద్య విద్యార్థులు సర్వే



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో గోదావరిఖని సింగరేణి మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఇంటింటా సర్వే నిర్వహించారు. దత్తత గ్రామాల్లో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ దత్తత తీసుకున్న ఇండ్లలో వారి వివరాలను సేకరించారు. రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్ ఆదేశాల మేరకు కుటుంబ దత్తత కార్యక్రమాన్ని నిర్వహించారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం సమాజంలో ఎన్ని రకాల కుటుంబాలు ఉన్నాయని వారి వార్షికాదాయం వారి యొక్క పిల్లల సంఖ్య వారి యొక్క జీవన స్థితిగతులను తెలుసుకొని పొందుపరిచారు. ఆరోగ్య అలవాట్లు మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా వైద్య సమస్య ఉన్నచో సంప్రదించాలని వైద్య విద్యార్థులు కోరారు. నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కావ్య, ఈ రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకులు టి. నాగరాజు, కమాన్ పూర్ వైజాగ్ డాక్టర్ సల్మా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సీనియర్ నాయకుడు హఠాన్మరణం



**కథలాపూర్, (జనంసాక్షి) :**కథలాపూర్ మండల్ ఇప్పపెల్లి గ్రామస్తులు BJP సీనియర్ నాయకులు బద్దం నాగిరెడ్డి అకాల మరణం చెందడం అందరిని కలిచివేస్తుంది, BJP పార్టీలో నక్షలైట్‌లను ఎదురొడ్డి పార్టీ ఎదుగుదలకు శ్రమించిన కార్యకర్త, నాగిరెడ్డి అని గుర్తించరు ఈరోజు BJP మండల్ అధ్యక్షులు మల్యాల మారుతి వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహంపై భారతీయ జనతా పార్టీ జెండా కప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది మండల అధ్యక్షిని వెంట నాయకులు మరిపెల్లి గణేష్ మరిపెల్లి రాజశేఖర్ మామిడిపెల్లి ప్రవీణ్ ఉన్నారు.

# బాలికల పాఠశాలలో ఘనంగా జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం



**రాయికల్ జనవరి25 (జనంసాక్షి):**బాలికల ఉన్నత పాఠశాల రాయికల్‌లో శనివారం రోజున జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎన్నికల విధానము అవగాహన కోసము పాఠశాలలో నమూనా ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాహసిల్దార్ ఎంఏ ఖయ్యూం విద్యార్థుల చేత ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు 18 సంవత్సరా లు నిండిన ముగ్గురు యువకులకు ఓటర్ గుర్తింపు కార్డులను అందజేశారు. మరొక ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి గంధ్ర రమాదేవి మాట్లాడుతూ 18 సంవత్సరా లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు కౌన్సిలర్ మేకల అనురాధ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి ఓటర్లు కాబట్టి పాఠశాల స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు ఎన్నికల విధానం గురించి పూర్తిస్థాయి అవగాహన కలుగుతుందని అన్నారు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు గారు మాట్లాడుతూ విద్యావంతులను మరియు సమాజం పట్ల అవగాహన ఉన్న వారిని మాత్రమే ఎన్నికలలో ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ రవీందర్ మల్లేశం సత్యనారాయణ గంగ జమున నాగరాజు తిరుమల గంగాధర్ వనిత పారుపల్లి గంగాధర్ పద్మజ యాస్మిన్ ఫాతిమా శ్రీకాంత్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ లక్ష్యం



**కథలాపూర్, (జనంసాక్షి) :**గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు కథలాపూర్ మండలం దుంపేట, దూలూరు ,సిరికొండ , చింతకుంట గ్రామాల్లో 46 లక్షలతో సీసీ రోడ్లు ,బీటీ రోడ్లు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణానికి ప్రభుత్వ విప్ భూమి పూజ నిర్వహించారు అనంతరం చింతకుంట గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ కథలాపూర్ మండల పరిధిలో 1 కోటి 25 లక్షలు నూతన సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల లకు నిధుల మంజూరి చేయడం జరిగిందన్నారు నేడు పలు గ్రామాల్లో 46 లక్షలతో భూమి పూజ నిర్వహించామన్నారు.నాలుగు గోడల మధ్య దరఖాస్తులు పరిశీలించకుండా ప్రజల మధ్య చర్చించి నిజమైన అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు అర్హులను ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగదాని తెలిపారు గతంలో ఆనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఇందిరమ్మ ప్రభుత్వన్నీ మీరు ఆశీర్వాదలు అందజేశారనీ అన్నారు.శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో ఫాజిల్ నగర్, చందుర్తి ప్రాజెక్టుల నిర్మాణం 2009 మునుపే మన ప్రాంతంలో అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నాం అన్నారు.గత పది సంవత్సరాలుగా పడవు పడ్డా ప్రాజెక్టులను మీ బిడ్డా పూర్తి చేస్తున్నాడనీ తెలిపారు గెలిచిన సంవత్సరంలోనే కలికోట సూరమ్మ, మల్రిపల్లి ప్రొజెక్ట్ పనులను ప్రారంభం చేసుకున్నాం ఆ ప్రాజెక్ట్ పూర్తి అయితే మన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి సాగు, త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు ఆనాడు ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలని అనేక పథకాలను అమలు చేయడం జరిగిందనీ తెలిపారురైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల 26 వ తేదీ నుండి ప్రారంభంకానున్నదని వెల్లడించారు గత పది సంవత్సరాలుగా ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు జనవరి 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద రూ. 12 వేలు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేద కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని వెల్లడించారు.

# జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమం



**గంభీరావుపేట జనవరి 25 (జనంసాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, శనివారం రోజు జాతీయ ఓటర్ దినోత్సవం, ను పురస్కరించుకొని ఎన్ఎన్ఎస్ఎస్,పిఓ పాక. ధర్మపురి ఆధ్వర్యంలో, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. విజయలక్ష్మి అధ్యక్షతన, జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమమును జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ,మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, సమర్థవంతమైన నాయకులను ఎన్నుకున్నట్లయితే, వికసితభారతను అభివృద్ధి పథం లో నడిపించుటకు యువత ముందుకు రావాలని అప్పుడే ప్రపంచ దేశాలతో మన దేశం ఆర్థికంగా పారిశ్రామికంగా,సమగ్ర అభివృద్ధిలో ముందు ఉంటుందని తెలియజేశారు. అందుకు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఓటు హక్కు పై సమగ్రమైన అవగాహన కలిగి ఉండి, సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పాక ధర్మపురి మాట్లాడుతూ , వయోజన ఓటు హక్కు, ఓటర్ల ప్రవర్తన, భారత ఎన్నికల సంఘం అధికారాల గురించి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. ప్రభాకర్,కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, కోఆర్డినేటర్ వి.వాణి, డాక్టర్ ఆది విష్ణు, డాక్టర్ కె.వి బిక్షమయ్య, మనోహర్ శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, మహేష్, జగన్నాథం, శైలజ, భార్గవి, దీపిక తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మంథని, (జనంసాక్షి) : మృతుని కుటుంబానికి 5,000 రూపాయలను ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా శనివారం రేండ్ల కుమారస్వామి అందజేశారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామ నివాసి శతాధిక 106 సంవత్సరాల వృద్ధుడు (మేదరి) ఎనమనగండ్ల రాములు శుక్రవారం రాత్రి పరమపదించారని తెలియగానే రేండ్ల శారద కుమారస్వామి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి సంతాపం తెలియజేయడం జరిగింది. అనంతరం వారు మన ఊరిలో చేసిన సేవలు అమోఘం. వారి జీవితం నుండి చాలా నేర్చుకోవలసిన విషయాలు ఉన్నాయి, వారికున్న దేవుని పట్ల భక్తి భావం, రామాయణ, మహాభారత, భాగవతం సంబంధించిన విషయాలలో, మన సంప్రదాయాల విషయంలో, జానపదం, పాటలలో వారికున్న జ్ఞానం అమోఘం అని కొనియాడుతూ వారి కుటుంబ సభ్యులకి అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు అందజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్నీ ప్రార్థించారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

◆ తహశీల్దార్ ముద్దసాని రమేష్



**చిగురుమామిడి, జనవరి 25(జనంసాక్షి)** :ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు వజ్రాయుధమని తహశీల్దార్ ముద్దసాని రమేష్ తెలిపారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఎన్నికల్లో తమ ఓటు హక్కును ఉపయోగించుకొని సమర్థవంతమైన ప్రభుత్వాలను ఎన్నుకున్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, దేశంలో పేద ధనిక తేడాలు లేకుండా అందరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ స్వరూపారాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు అరుణ్ కుమార్, తారారాణి, రెవెన్యూ ఉద్యోగులు అనిల్ కుమార్, సతీష్, శ్వేత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలి

◆ తహసిల్దార్ వాసంతి



మంథని, (జనంసాక్షి) : ఓటు మన జన్మహక్కు అని తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. శనివారం జాతీయ దినోత్సవం సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ పాఠశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. అలాగే అక్కడ విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాల నిండిన వారు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలని కోరారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పకుండా వినియోగించుకోవాలని ప్రభుత్వాల ఏర్పాటులో మనం ఓటు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ లలిత ఎంఈఓ విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సతీష్ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ,తోపాటు శ్రీనివాస్ గోస్కుల రజిత, అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణకుమారి, భాగ్యలక్ష్మి, కుమారి, తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**చిగురుమామిడి, జనవరి 25(జనంసాక్షి) :**చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ సందర్శించి ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్న తీరును రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి సంబంధించిన రికార్డ్స్ క్రమ పద్ధతిలో నిర్వహించాలని నిర్లక్ష్యం చేయవద్దని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి రిజిస్టర్లు ఫార్మసీ, ఓపి సేవలు, లేబర్ రూములను పరిశీలించారు. అనంతరం లంబాడి పల్లె గ్రామంలో ఇమ్యునైజేషన్ సెంటర్ ను సందర్శించి వాక్సినేషన్ జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఆయన వెంట డిఐఓ డాక్టర్ సాజిదా, చిగురుమామిడి వైద్యాధికారి డాక్టర్ ప్రిసుల్లా, ఇతర సిబ్బంది ఉన్నారు.

## ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

◆ తహసిల్దార్ వాసంతి



**మంథని, (జనంసాక్షి) :** ప్రతి ఉద్యోగి బాధ్య తగా విధులు నిర్వహించాలని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. శనివారం తహసీల్ కార్యాలయంలో రొంపి కుం ట అంగన్వాడి టీచర్ గుమ్మడి శారదకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఆమె విధుల తోపాటు ఇతరత్న కార్యక్రమాలైనా అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు రుపికుంటలో నిర్వహించి గెలుపొందిన వారికి తహసిల్దార్ వాసంతి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా బిఎల్ఓగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ప్రతి ఉద్యోగి విధుల పట్ల చురుకుదనం చూయించాలని పేర్కొన్నారు. శారదకు ప్రశంసా పత్రం రావడం పట్ల పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సతీష్ ,గిర్ధవార్ స్రవంతి, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన కాంగ్రెస్ కౌన్సిలర్లకు సన్మానం

◆ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్





**జమ్మికుంట, జనవరి 25 (జనంసాక్షి):**జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్‌లో శనివారం రోజున జరిగిన జమ్మికుంట మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఈ సందర్భంగావొడితల ప్రణవ్ మాట్లాడుతూ స్థానిక ఎంఎల్ఏ సూసైడ్ స్టార్ కౌశిక్ రెడ్డిని ప్రజలే తరిమి కొడుతున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు.సోషల్ మీడియా వేదికగా మీరంతా చూశారు ప్రజలకు మంచి చేస్తా అంటే కౌశిక్ రెడ్డి అగం అవుతున్నాడు.కౌశిక్ రెడ్డి ఎంఎల్ఏ వ వీధి రౌడీవా అని అన్నారు.గత పదేళ్లలో ఏ ఒక్కరోజైనా గ్రామ సభ పెట్టరా పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా ఎమ్మెల్సీ గా,విప్‌గా ఉన్న సమయంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇచ్చావా అని కౌశిక్ రెడ్డిని దుయ్యబట్టారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి వాటి అమలుకు కృషి చేయాలని కోరుతున్నారు.గత నాలుగు రోజుల నుండి గ్రామాల్లో గ్రామ సభలు సజావుగా జరిగాయని ప్రతి పక్ష పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.నాలుగు పథకాలకు సంబంధించి సర్వే పూర్తిగా జరిగిందని ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా ,రేషన్ కార్డులు.సమగ్ర సర్వేలో జరిగిన వాటి ఆధారంగా పేర్లు వచ్చాయనీ లిస్టులో వారి పేరు లేకపోతే రాబోయే రోజుల్లో కూడా దరఖాస్తులు ఇవ్వొచ్చు అన్నారు.ఇది నిరంతర ప్రక్రియనీ ప్రజలెవరూ అధర్య పడకండనీ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలాగా ప్రభుత్వం ఇంచార్జి గా నేను కృషి చేస్తానని ప్రతి గడప,గడపకు పథకాలను చేరవేస్తుందనీ తక్కువగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలే నిన్ను ఉరికిచ్చిండ్రు అని కాంగ్రెస్ కార్యకర్తల బలం ఏంటో నీకు తెలుసునా అని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలు అందేలా కృషి చేస్తాం అన్నారు.రేపటి నుండి నాలుగు పథకాలు ప్రారంభం అవుతాయని తెలియజేశారు. అనంతరం పదవి విరమణ పొందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్ల ను శాలువాలతో సన్మానించారు. తదుపరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అక్బర్ పాష ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అతని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించే వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలు విఘాతం కలిగించిన నలుగురు వ్యక్తులు రిమైండ్

**గంభీరావుపేట జనవరి 25 (జనంసాక్షి):** పోలీసుల వివరాల ప్రకారం.. గంభీరావుపేట మండలంలోని ముస్తఫానగర్‌కి చెందిన రసామల్ల మహేష్,మాల్యాల సురేందర్, అనే ఇద్దరు వ్యక్తులు గంభిరావుపేట మండలం నుండి ముస్తఫానగర్ వెళుతుండగా కామారెడ్డి నుండి గంభిరావుపేట వస్తున్న మహమ్మద్ హమీద్ హుస్సేన్, మహమ్మద్ అమాన్ ఖాన్‌ల రెండు మోటార్ సైకిల్ పై ఎదురెదురుగా వచ్చి ఢీ కొన్నారు. అట్టి విషయంపై మాట మాట పెరిగి ఈ వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసి మండల కేంద్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించగా ఇట్టి ఘర్షణ దారి తీసిన రెండు వర్గాలపై కేసు నమోదు చేసి అందులోని నాలుగు వ్యక్తులైన మహమ్మద్ హమీద్ హుస్సేన్, మహమ్మద్ అమాన్ ఖాన్, రసామల్ల మహేష్,మాల్యాల సురేందర్ నిన్న రిమాండ్‌కి తరలించడం జరిగిందని ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.. పోలీసు వారు ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. మతంకు సంబంధించి కానీ వర్గాలకు సంబంధించిన విషయాలపై ఇతర వర్గాల మనోభావాలను కించపరిచే విధంగా ప్రవర్తించినా, మతపర అంశాల కోణంలో హింసకు పాల్పడుతూ శాంతి భద్రతలకి విఘాతం కలిగించేలా అనుచితంగా ప్రవర్తించిన ఏదైనా వదంతులను సోషల్ మీడియాలో వ్యాపింప చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకో బడతాయని,ఎలాంటి ఉద్వేగాలకు లోనూ కాకుండా సంయమనం పాటిస్తూ శాంతి భద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.



# 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

**బోయినపల్లి,(జనంసాక్షి) :** 15వ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ప్రజాస్వామ్యం ఓటర్ భాగస్వామ్యం అనే అంశంపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీబీవీ విద్యార్థులకు పాఠశాల స్థాయి లో వ్యాసరచన, వకృత్వ పోటీలను శనివారం రోజున నిర్వహించారు అందులో ప్రథమంగా వచ్చినవారు మండల స్థాయికి ఎంపిక చేసి పంపించగ అందులో నుండి ఉన్నతంగా ఉన్నవి ఎంపిక చేసినవి మండల స్థాయిలో వ్యాసరచన పోటి లో పూసల సాయికీర్తన పదవ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ, వకృత్వ పోటీ లో రుత్విక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలూరు ) చొప్పదండి, జిల్లా స్థాయికి ఎంపిక అయినారు. శనివారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆడిటోరియం లో జిల్లా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ పవన్ కుమార్, మెప్మా పిడి వేణుమాధవ్ చేతుల మీదుగా సాయి కీర్తనకు, రుత్విక్‌కు సర్టిఫికెట్లు బహుకరించినరు. విద్యార్థులను ఆర్నకొండ



ప్రధానోపాధ్యాయులు బోయిన్ పల్లి మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ,ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థులను పాఠశాల స్థాయి నుండి మండల స్థాయికి, జిల్లా స్థాయికి ఎంపిక అయ్యేటట్లు ప్రోత్సహించిన ఉపాధ్యాయులను కూడా అభినందించారు.

# శ్రీపాద స్మారక ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీను బాబు

**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గం పలిమెల మండలంలోనీ పలిమెల ప్రభుత్వ పాఠశాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు స్మారకార్థం చక్రవర్తి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొనీ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని శ్రీను బాబు అన్నారు. ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉన్న మా దృష్టికి తీసుకురావాలని,ప్రజల ఆరోగ్యం విషయంలో పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తామని, ప్రజలకు ఆరోగ్యం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలిపారు. వైద్య శిబిరం కి వచ్చిన డాక్టర్లు మరియు చక్రవర్తి హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలనీ అన్నారు.




# మంథని మున్సిపల్‌లో జాతీయ ఓటర్స్ డే దినోత్సవం



**మంథని, (జనంసాక్షి) :** జాతీయ ఓటర్స్ డే సందర్భంగా మంథని మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము' అని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య,గుండా విజయలక్ష్మి -పాపారావు, కౌన్సిలర్స్ ఆరెపల్లి కుమార్, నక్క నాగేంద్ర -శంకర్,కొట్టె పద్మ రమేష్,కుర్ర లింగయ్య, చొప్పకట్ల హనుమంతు,వి కె రవి, వేముల లక్ష్మి -సమ్మయ్య, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**గంభీరావుపేట జనవరి 25 (జనంసాక్షి):** ఎస్సై శ్రీకాంత్ వివరాల ప్రకారం,గంజాయి అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో నిఘా వేయగా నాగంపేట కమాన్ వద్ద ఒక వ్యక్తి, బస్సులో వచ్చి అనుమానాస్పదంగా కనిపించగా అతనిని అదుపులో తీసుకొని విచారించగా అతని వద్ద 110, గ్రాముల గంజాయి దొరికినవి. అతనిని విచారించగా అతని పేరు కల్లపల్లి శ్రీనివాస్ తండ్రి రాజయ్య వయస్సు 25 గ్రామం ముప్పిడిపల్లి , గంగాధర మండలం కరీంనగర్ జిల్లా, గత నెల రోజుల క్రితం బల్లార్షా మహారాష్ట్రలోని గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుక్కొని వచ్చి అందులో కొంచెం తను తాగి మిగిలిన గంజాయిని అధిక అధిక ధర కు అమ్మడానికై, ఇక్కడకు వచ్చినానని తెలిపినాడు. పంచుల సమక్షంలో గంజాయిని సీజ్ చేసి ఇట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్టు,ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మండలంలో ఎవరైనా గంజాయి సేవించిన అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని ఎస్ఐ తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ కోసం బయలుదేరిన డప్పు కళాకారులు



**ఎడపల్లి, జనవరి 25 (జనంసాక్షి) :** ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ అమలు చేయడమే లక్ష్యంగా ఫిబ్రవరి 7వ తేదీన మందకృష్ణ మాదిగ తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వేల గొంతులు లక్ష డప్పుల సన్నాహాక ర్యాలీకి మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రం నుండి మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు డల్లా సురేష్ మాదిగ ఆధ్వర్యంలో డప్పు కళాకారులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకురాలు పిల్లంగోనిల సావిత్రి మాదిగ, డప్పు కళాకారులు సాయిలు, సాయికుమార్, మహేష్, అబ్బులు, సాయి చిరు, చింటూ, వినోద్ కుమార్, సందీప్, పులి చిన్ను, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ సంఘం నూతన అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు



**జమ్మికుంట,(జనంసాక్షి):** జమ్మికుంట హమాలి సంఘం నూతన అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షునిగా పింగిలి రమేష్, ఉపాధ్యక్షునిగా వీర్ల సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శిగా సిరిమల్లె వీరయ్య, పోతుల చంద్రమౌళి, కాంతారావు, ఎస్ సమ్మయ్య, భాస్కర్, అశోక్ నరసయ్య, కొమురయ్య, తదితరులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎర్రబెల్లి రాజేశ్వంరావు మాట్లాడుతూ సంఘంలోని ప్రతి అమాలి కార్మికునికి ఎలాంటి సమస్య ఎదురైనా తాను ముందుండి పరిష్కరిసానని అన్నారు. నాపై నమ్మకం ఉంచి తనను హమాలి సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్క హమాలి కార్మికునికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అండగా ఉంటానని తెలిపారు.



# సహకార సంఘాలతో రైతుల ఆర్థిక అభివృద్ధి

◆ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, గ్రామీణం(జనంసాక్షి):**వేములవాడ రూరల్ మండలం వట్టేముల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేములవాడ వారి అద్వర్యలో 24 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల ఎరువుల గోదాం ను శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగాప్రభుత్వ విప్ మాట్లాడుతూమూడు మసాల క్రితం గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసుకొని ప్రారంభం చేసుకోవడం అభినందనీయం అన్నారు.నాబార్డ్ నిధులే కాకుండా సొంత సహకార బ్యాంకు నిధులతో ,ఇలాంటి గోదాములు నిర్మాణం చేసుకోవడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగపడుతాయి అన్నారు.నష్టాల్లో ఉన్న సహకార సంఘాలను ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాభాల బాటలో నడిపించారు.గతంలో మన ప్రాంతాలో వారి కృషితో రైతులకు ఉపయోగపడే అనేక సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అంకురార్పణ చేశారు. రైతును రాజుగా చేయడానికి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుంది రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణ మాఫీ చేయడం జరిగింది అలాగే సన్నం రకం వడ్లు 500 బోనస్ ఇచ్చాం అన్నారు.సహకార సంఘాలు రైతులకు సేవ చేయడంతో



పాటు వాణిజ్యపరంగా కూడా రాణిస్తున్నాయి.దావోస్ పర్యటన విజయవంతం చేసుకుని రాష్ట్రానికి అనేక పెట్టుబడులు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు బృందానికి వేములవాడ నియోజకవర్గం తరఫున ధన్యవాదాలు తెలుపుతు న్ననన్నారు. దేశవ్యాప్తంగా అనేకమంది ముఖ్యమంత్రులు వెళ్లిన కానీ తెలంగాణ రాష్ట్రానికి ఎక్కువ నిధులు తేవడం జరిగింది అన్నారు.కిషన్ రెడ్డి కేంద్ర నుండి నిధులు తెచ్చే ప్రయత్నం చేయాలి,లేదా ఇంత పెద్ద మొత్తంలో నిధులు తేవడం పట్ల ప్రభుత్వాన్ని అభినందించాలి,అంతే కానీ విమర్శించడం సరికాదు,ప్రజలు ఇచ్చిన అవకాశలను ఉపయో గించుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ అన్నారు.

# విద్యుదాఘాతానికి వరిగడ్డి కట్టలు అహుతి

◆ తృటిలో తప్పిన భారీ ప్రాణ నష్టం

**రామగుండం, (జనంసాక్షి)** :అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామంలో శనివారం.ప్రమాదశాత్తు వరిగడ్డి కట్టలు విద్యుదా ఘాతానికి కాలి బూడిద కాగా.ట్రాలి ఆటోలో ఉన్న ముగ్గురు రైతులకు తృటిలో ప్రాణ నష్టం తప్పింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోలివాడ గ్రామనికి చెందిన జక్కుల సాయి అనే రైతు. రాయదండి గ్రామంలోని ఓ రైతు వద్ద వరిగడ్డి కట్టలు కొనుగోలు చేసి ముగ్గురు కూలీలతో పాటు.శ్రీనివాస్ అనే ఓనరుకు చెందిన ట్రాలీ ఆటోలో లోడు చేసుకుని వెళుతున్న క్రమంలో. పెద్దంపేట గ్రామ పంచాయతీ కార్యక్రమం ఎదుట ఉన్న. ఎల్టి విద్యుత్ లైన్ వైర్లకు గడ్డి కట్టలు తాకటంతో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ఆ సమయంలో ఆటోలో ఇద్దరు కూలీలు. ఆటో డ్రైవర్ ఉన్నారు మంటలు ఒక్కసారిగా చెలరేగటంతో అంటుకున్న మంటలలోనుండి. ఆటో వదిలి బయటకు పరుగులు తీశారు.మంటలను గ్రామస్తులు పైపులతో నీళ్లు పట్టి మంటలు ఆర్పారు. 70 వరిగడ్డి కట్టలు కాలి బూడిద కావటంతో రైతు ఆందోళన వ్యక్తం చేసాడు. కాగా భారీ ప్రమాదం నుండి బయట పడట



ంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టు చెల్ల చెదురుగా పడి దహణమైన వరి గడ్డి కట్టలను. పంచాయతీ సిబ్బంది తొలగించారు. గ్రామంలో ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో గ్రామస్తులకు అర్థం కాకా ఆందోళనకు గురయ్యారు. ఇప్పటికైనా ట్రాన్స్ కో అధికారులు సందర్శించి ప్రమాధాకర విద్యుత్ వైర్లను సరి చేయాలనీ కోరుతున్నారు.

# పూర్వ వైభవం తీసుకువస్తా

◆ నగర అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తా
◆ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, (జనంసాక్షి)** :రామగుండం నియోజకవర్గంలోని రామగుండం కార్పొరేషన్ చివరి సాదారణ సర్వసభ్య సమావేశం మేయర్ బంగి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ కార్పొరేటర్‌గా ప్రజలకు సేవ చేయటానికి ఇన్ని రోజులుగా వీరందరికి అవకాశం రావడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు రామగుండం అభివృద్ధి కోసం అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా జీవితంలో మరింతగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఉండాలన్నారు. రామగుండం అభివృద్ధి నా బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. రామగుండంలో మార్పు మొదలైందని, రానున్న రోజుల్లో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్‌సిఎల్, మున్సిపల్ శాఖ సహకారంతో రామగుండానికి పూర్వ వైభవం తీసుకువస్తామని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్ అధ్యక్షతన 16వ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, ఇంచార్జీ కమిషనర్, జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్‌ఎఫ్‌సి ఎల్ అధికారులు పాల్గొన్నారు.రేపటితో పదవీకాలం ముగియడంతో కొందరు కార్పొరేటర్లు గత స్మృతులను గుర్తుచేసుకొని కంటతడి పెట్టుకున్నారు.మిగతా కార్పొరేషన్ల మాదిరిగా కాకుండా రామగుండం కార్పొరేషన్‌లో పూర్తిగా ఐదు సంవత్సరాల పాటు ఎలాంటి అవిశ్వాసం పెట్టకుండా పాలకవర్గాన్ని కొనసాగించిన





కార్పొరేటర్లకు మేయర్ అనిల్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తమ తమ డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తిచేసేలా ఎమ్మెల్యే సహకరించాలని పలువురు కార్పొరేటర్లు రాజ్‌ఠాకూర్‌ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, తనపై నమ్మకంతో ఘన విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను చేరవేస్తూ, నగర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# ఎన్టీపీసీలో ముగిసిన జెమ్

◆ హెచ్‌ఓపీ చందన్‌కుమార్ సమంత



**రామగుండం, (జనంసాక్షి)** :ఎన్టీపీసీ-రామగుండం. .తెలంగాణ ప్రాజెక్టులో వింటర్ జెమ్-2024 ముగింపు వేడుకను కాకతీయ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. అనంతరం బాలికలతో భారీ సాంస్కృతిక కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా హెచ్‌ఓపీ చందన్‌కుమార్ సమంత మాట్లాడుతూ బాలికలను చైతన్యపరిచింది.వారి కృషి.అంకితభావాన్నిప్రశంసిం చారు.ఈ నెల 21న ప్రారంభించామన్నారు.రిఫ్రెషర్ కోర్సు మే, 2024 నెలలో జరిగిన ఒక నెల జెమ్ వర్క్‌షాప్‌లో అందించిన అభ్యాస పురోగతిని అనుసరించడం ఈ కోర్సు ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో 60 మందికిపైగా బాలికలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు రాఖీ సమంత, సీనియర్ సభ్యులు, యూనియన్, అసోసియేషన్ల ప్రతినిధులు, బాలికల తల్లిదండ్రులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్‌డే వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**గోదావరిఖని, (జనంసాక్షి):** రిపబ్లిక్-డే వేడుకల ఏర్పాట్లపై ఆర్‌జీ-1 ఏరియా వివిధ విభాగాల అధికారులతో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియాన్ని శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా యస్‌ఓటు జియం గోపాల్‌సింగ్ మాట్లాడుతూ రిపబ్లిక్-డే వేడుకలను విజయవంతం చేయాలని, స్టేడియంలో పరేడ్ కోసం మార్చ్ పాస్ట్, జాతీయ గీతాల మీద సాంస్కృతిక కార్యక్రమాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని, అందరికి అనుకూలంగా సీటింగ్, విఐపిలకు ప్రత్యేక సీటింగ్, ఉత్తమ ఉద్యోగులకు తగిన ఏర్పాట్లు చేయాలనీ సూచించారు.ఈసారి జరిగే వేడుకలు అత్యంత అంగరంగా వైభవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అధికసంఖ్యలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొననున్న నేపధ్యంలో ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎజియం (ఐఇడి) ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ డిజియం ఆంజనేయప్రసాద్, డిజియం (పర్సనల్) డి. కిరణ్‌బాబు,ఇతర అధికారులు, సివిల్ యస్‌ఇ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి,సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ బి.సారంగపాణి, శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, జూనియర్ ఇన్‌స్పెపెక్టర్స్ శ్రీనివాస్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తాజొద్దీన్‌బాబా జన్మదిన వేడుకలు



**రామగుండం, (జనంసాక్షి)** :హజరత్ తాజొద్దీన్‌బాబా జన్మదిన వేడుకలు గోదావరిఖని కాకతీయనగర్‌లోని తాజొద్దిన్‌బాబా దర్బార్‌లో ఈనెల 26, 27, 28న మూడు రోజులు ఘనంగా నిర్వహించనున్నట్టు దర్బార్ నిర్వాహకులు నారాదాసు సతీష్‌రావు శనివారం ప్రకటనలో తెలిపారు.సోమవారం మధ్యాహ్నం 12:30 సందల్ గంధం ఊరేగింపుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా ఆటో స్టాండ్ నుంచి ప్రారంభమై లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్, ఉల్లిగడ్డలబజార్ మీదుగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. కులమతాలకతీతంగా జరిగే బాబాజన్మదిన వేడుకలకు భక్తులు వారి బంధువులు, స్నేహితులతో కలిసి పాల్గొనాలని కోరారు. మంగళవారం ఉదయం 8:30, దర్బారులో కూల్ పుణ్యవచనం కార్యక్రమం ఉంటుందని అన్నారు. భజనలు, ప్రార్థనలు ఉంటాయని తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు సతీష్‌రావు తెలిపారు.

## సైరన్ తాళంతో దొంగతనాలు జరగకుండా జాగ్రత్త పడండి




**గంభీరావుపేట జనవరి 25 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో, ఎస్‌ఐ లావుడ్య శ్రీకాంత్ సైరన్ తాళంతో దొంగతనాలకు వచ్చినవారిని సులువుగా గుర్తించని ఆ కాలనీవాసులకు అవగాహన కల్పించారు. శనివారం రోజు కాలనీవాసులకు దొంగతనాలు జరిగినప్పుడు ఏం చేయాలో అవగాహన కల్పించారు. మీరు మీ మీ బంధువుల ఇళ్లకు గానీ, లేదా వేరే ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు సైరంతో కూడిన తాళం వేసినటయితే దొంగతనానికి వచ్చిన వ్యక్తులు ఆ తాళాన్ని తాగినచో భారీ శబ్దం వస్తుందని తెలిపారు. ఆ శబ్దానికి చుట్టుపక్కల వారు అప్రమత్తమై దొంగల్ని సులువుగా పట్టుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కాలనీవాసులు ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకులు చెప్పినోళ్లకే ప్రభుత్వ పథకాలు

- స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాలుగు పథకాలతో కొత్త నాటకం
- బీఎస్పీ మండల అధ్యక్షుడు చిట్టెల సతీష్ కుమార్

**చిగురుమామిడి, జనవరి 25(జనంసాక్షి) :**కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు కొత్త పథకాల అమలుపై నిర్వహిస్తున్న గ్రామసభల్లో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో అసలైన అర్హులు లేరని,మరోసారి ప్రజలను మోసం చేయడానికి ఈ నాలుగు సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకువచ్చారని చిగురుమామిడి మండల బీఎస్పీ అధ్యక్షుడు చిట్టెల సతీష్ కుమార్ ఆరోపించారు. మండలంలో ఒక్కొక్క గ్రామంలో 500 పైగా ఇండ్లకు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకుంటే ఒక్క గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చేది 20 నుండి 30 ఇండ్ల వరకు మంజూరు అవుతాయని అధికారులు ప్రజాపాలన గ్రామ సభలలో తెలుపగా మరి మిగతా వారికి ఏ విధంగా న్యాయం చేస్తారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని ప్రశ్నించారు. గ్రామ సభలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులు,రేషన్ కార్డులు జారీ ఫైనల్ లిస్టు ప్రకటించినట్లు మరి ఇందిరమ్మ ఇండ్లను ఎందుకు గ్రామ సభలలో జాబితాను ఎందుకు ప్రకటించడం లేదన్నారు.రేషన్ కార్డులు బీసీ కుల గణన ఆధారంగా లిస్టు ఫైనల్ చేశామన్నారు.కానీ 20% కూడా లబ్ధిదారుల పేర్లు లేవన్నారు.ఊరూర జరుగుతున్న సభలలో జనం ఎక్కడికి అక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే ఈ ఏడాది కాంగ్రెస్ పాలనలో ఫెయి ల్ అయ్యారని అర్థమవుతుందని విమర్శించారు.ఇందిరమ్మ రాజ్యంలో పోలీసుల నడుమ గ్రామసభలు నిర్వహించవలసిన దుస్థితి రావడం దారుణమని, లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామసభ నిర్వహిస్తూ ఉంటే మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు నేతలు చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు.ప్రజలు ఉప్పెనలా ఉద్యమించక ముందే కళ్ళు తెరవాలని సూచించారు.చిన్న స్థాయి కాంగ్రెస్ నాయకులు అవగాహన లేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, గ్రామా లలో ఇందిరమ్మ కమిటీల ముసుగులో కాంగ్రెస్ నాయకులే ఉండి ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో కాంగ్రెస పార్టీకి సంబంధించిన నాయకులకు భవనాలు, పక్కా ఇండ్లు ఉన్నవా రికి జాబితాలో పేర్లు వచ్చాయన్నారు,ఇందిరమ్మ ఆత్మీయ భరో సాలో ప్రతి భూమి లేని నిరుపేదలకు 12 వేల రూపాయలు ఇస్తామని ఎన్ని కల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు జాబ్ కార్డులో గత సంవత్సరంలో కనీసం 20 రోజులు పని దినాలు ఉండాలని షరతులు పెట్టడం ఏంట ని ఇది పేద ప్రజలను నమ్మించి గొంతు కోయడం కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులకు రాష్ట్రంలో తెలంగాణ ప్రజలలో ఆధార అభిమానాలు లేకపోవడంతో ఈ నాలుగు పథకాలను తెరపైకి తీసుకువచ్చి రాబోయే స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందాలని ఉద్దేశంతో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ గ్రామ సభలో ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు కాకపోతే కాంగ్రెస్ నాయకులను గ్రామాలలో ప్రజలు తిరుగనీయకుండా రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



# బీడీ కార్మికుల రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**గంగాధర,(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్రంలోని బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జగిత్యాల జిల్లా కోరుట్లలలో ఈ నెల 30.31 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మహాసభల వాల్ పోస్టర్లను శనివారం మండల కేంద్రంలోని గంగాధర బ్లాక్‌లో ఎఐటియూసి రాష్ట్ర కార్యదర్శి టేకుల సమ్మయ్య యూనియన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీడీ కార్మికులకు కనీసం వేతనాల జీవో అమలు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా అనేక రకమైన వేతనం ఇవ్వాలని బీడీ పరిశ్రమపై జీఎస్టీని రద్దు చేయాలని కార్మికులకు నెలకు 26 రోజులు పని కల్పించాలని మంచి నాణ్యమైన బీడీ ఆకును సరఫరా చేయాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన పేద బీడీ కార్మికులకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని ఈపీఎఫ్ సంస్థలు బీడీ కార్మికులు రాజీనామా చేసిన అనంతరం కనీసం పెన్షన్ నెలకు 6 వేయిల రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా ఆసుపత్రి కి అధిక నిధులు కేటాయించి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించి అన్ని పరీక్షలు ప్రభుత్వమే చేయాలని కార్మికుల ప్రసూతికి ఆర్థిక సహాయం ఇవ్వాలని వారి పిల్లలకు స్కాలర్ స్కీఫ్ ఇచ్చి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. పనిచేసిన కూలీ డబ్బులు బ్యాంకు ఖాతాలో కాకుండా నేరుగా కంపెనీ ద్వారా చేతికి అందించాలని దీంతోపాటు ప్రతి జిల్లా కేంద్రంలో బీడీ కార్మికుల కోసం ప్రత్యేక హాస్పిటల్ కట్టించి వైద్య సౌకర్యం అందించాలి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రతి బీడీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను కట్టించాలని కార్మికులకు 2016 నుండి 4016 రూపాయలకు పెంచి పించన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ ,జిల్లా నాయకులు పవన్,బీడీ సంఘం జిల్లా కన్వీనర్ వేముల శంకరమ్మ,నాయకురాలు కట్ల వసంత,సామంతుల లక్ష్మి.పడాల రేణుక.తాళ్ల అనిత.బల్లాల లక్ష్మి.జంగం లక్ష్మి, అల్లం పుష్ప.మరియు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# నిరుపేద పట్టభద్రులకు సంక్షేమ నిధి

- విద్యారంగంలో నూతన ప్రమాణాలకై కృషిచేస్తా
- ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు పరిష్కరిస్తా
- పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 25 (జనంసాక్షి) :**రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుపేద ఉపాధ్యాయుల కోసం సంక్షేమానికి నిధి ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడు పడతానని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కరీంనగర్ పట్టణంలో పలువురి పట్టభద్రులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పలువురి పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రైవేటు విద్యారంగం నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాను గెలిస్తే ఒక ప్రైవేటు టీచర్ గెలిచినట్టేనని, ప్రైవేటు విద్యాసంస్థల సంక్షేమానికి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని, ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత తో పాటు, హెల్త్ కారుల మంజూరీకి కృషి చేస్తానని వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలల అనుమతుల మంజూరి సమయంలో ఉన్న నిబంధనలను సరళీకృతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రైవేటు జూనియర్ డిగ్రీ, పిజి కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు, విద్యార్థులకు స్కాలర్షిప్పులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని



అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. గత ఐదు నెలలుగా ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో గ్రంధాలయాలను సందర్శించి చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించాలని, కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి గ్రంధాలయాలకు వచ్చే విద్యార్థుల విజ్ఞప్తి మేరకు తాను స్వచ్ఛంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ ను కూడా అందించినటు వెల్లడించారు. ప్రైవేటు విద్యారంగం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు, రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడిని సృష్టిస్తానని పేర్కొన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# జర్నలిస్ట్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- మద్దతుగా నిలిచిన జర్నలిస్ట్ మిత్రులు
- పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు



**రాయికల్, జనవరి (జనంసాక్షి):**రాయికల్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ సుధీర్ రావు కు బాధిత జర్నలిస్ట్ చింతకుంట సాయికుమార్‌తో పాటుకు మద్దతుగా జర్నలిస్ట్ శ్రేణులు పిర్యాదు పత్రం సమర్పించారు.ఇట్టి సందర్భంగా జర్నలిస్ట్ జెఎసి ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ కోశాధికారి మచ్చ శేఖర్ సీనియర్ జర్నలిస్ట్‌లు ఎండిముజాఫర్ ,సింగిడి శంకర్,లుఇట్టి సందర్భంగా మాట్లాడుతూ %ా% సీనియర్ జర్నలిస్ట్ సాయికుమార్‌పై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.తేదీ 24- 01-2025 నాడు అనగా రాత్రి 11 గంటల సమయం నుండి 11-30 మధ్యలో బయట కుక్కలా అరుపు లు బాగా ఉండడంతో ఏంటిదో చూద్దాం గెట్ తీసుకోని బయటకు వచ్చిన ఆయన పై బైక్ మీద వచ్చి మొహానికి మాస్క్ ధరించిన ముగ్గురు వ్యక్తులు అతనిపై రాడ్డులతో దాడి చెయ్యగా అతనికి గాయం అయ్యింది. జర్నలిస్ట్‌లను మనిషి కంగా శారీరకంగా దెబ్బ తీసే ఇలాంటి దాడులు అన్యాయం అని పోలీసు విచారణ త్వరితగతిన చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సయ్యద్ రసూల్, వాసం లింబధ్రి గంగాధర్ సురేష్ మహమ్మద్ రషీద్, మలావత్ వెంకటేష్, ఉమ్మడి విజయ్ కుమార్ చమనెని కిరణ్ రావు ఏనుగంటి రవి, అనుపురం లింబధ్రి గౌడ్,మహ్మద్ షకీర్ గన్నవరం గంగాధర్ కొండ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని పరిశీలించిన తహాశీల్దార్



**చిగురుమామిడి, జనవరి 25(జనంసాక్షి) :** చిగురుమామిడి మండల కేంద్రంలోని పొంబండ శివారులో ఉన్న 840, 841 సర్వే నెంబర్లో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమంగా హద్దురాళ్ళు ఏర్పాటు చేస్తున్నారనే ఫిర్యాదుతో తహాశీల్దార్ ముద్దసాని రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాల వాదనలు విని, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు హద్దురాళ్ళు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని నిలిపివేశారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా ఎవరైనా ఆక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన



**వేములవాడ, గ్రామీణం,(జనంసాక్షి):** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జడ్పీహెచ్ఎస్ హనుమాజీపేట పాఠశాల విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణలో పాటించే విధానాలతో విద్యార్థులకు మాదిరి ఎన్నికలను నిర్వహించారు. ఇందులో భాగంగా స్కూల్ హెడ్ కోసం జరిగిన ఎన్నికల్లో ఐదుగురు విద్యార్థులు పోటీ చేయగా విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యం విధానాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఈ మాదిరి ఎన్నికలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీకాంత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫోటో 25 సుల్తానాబాద్ 03

# ఇటుక బట్టీలను సందర్శించిన మండల విద్యాధికారి ఏ .రాజయ్య



**సుల్తానాబాద్,(జనంసాక్షి):** మండలంలోని సుద్దాల గ్రామ పరిధిలో ఉన్న ఎంబిసి ఎల్బీసీ ఇటుక బట్టీలను మండల విద్యాధికారి ఏ రాజయ్య సందర్శించడం జరిగింది .ఇటుక బట్టీలలో దాదాపు 20 మంది బడిఈడు పిల్లలను గుర్తించడం జరిగింది. వీరికి ఇటుక బట్టి ఆవరణలో తగు వసతులతో కూడిన పాఠశాలను ఏర్పాటు చేసి వారికి విద్యా బోధన అందించాలని లేదా దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో వీరిని నమోదు చేయించాలని ఇటుక బట్టి యజమానులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ. రాజయ్య , సిఆర్‌పిలువీ. సదానందం జి. రామచంద్రం పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్లో చదివే విద్యార్థులకే ఉన్నత భవిష్యత్తులు

◆ సుల్తానాబాద్ మండల విద్యాధికారి .ఏ. రాజయ్య





**సుల్తానాబాద్,జనవరి 25(జనంసాక్షి) :** పట్టణంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శనివారం సుల్తానాబాద్ పట్టణానికి చెందిన వాసాల శ్రీవాణి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు వాసాల శ్రీలత-శ్రీనివాస్ దంపతులు విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పెన్నులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వం నుండి ఎలాంటి ఉద్యోగాలు గాని ఉపాధి వచ్చిన మొదటి ప్రాధాన్యత ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకే ఉంటుందని ప్రభుత్వం అన్ని విధాల విద్యార్థులకు సౌకర్యాలు కలిగించిందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మా ఫౌండేషన్ ద్వారా ఎన్నో స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నామని దానిలో భాగంగా ఈరోజు శ్రీవాణి పుట్టినరోజు సందర్భంగా మొదటి విడతగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు దాతలైన వాసాల శ్రీలత-శ్రీనివాస్ దంపతులచే అందించడం జరిగిందని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సుల్తానాబాద్ మండలంలో ఉన్న ప్రతి గురుకుల హైస్కూల్లో దాతల సహకారంతోటి పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాసాల శ్రీనివాస్ పదో తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతిని అందిస్తానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు అమ్రి శెట్టి శారద మాట్లాడుతూ భావి తరాలకు మీరే పునాదిరాళ్లని మేము విద్యను మీకు అందిస్తున్నామని దాన్ని అన్ని విధాల సద్వినియోగం చేసుకొని మంచి ఉన్నత స్థానంలో ఉండాలని ఇప్పుడు మీరు ఎలా అయితే ఈ ప్యాడ్స్ స్వీకరించారో రానున్న రోజుల్లో మీరు అలా ఇచ్చేస్తాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న మూడు హైస్కూల్లో దాదాపు 140 మంది విద్యార్థులకు పరీక్ష ప్లాట్స్ పెన్నులు అందించడం జరిగినది .ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం నూతన ఓటర్లకు సన్మానం

◆ అలరించిన రంగవల్లులు ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు



**సుల్తానాబాద్,జనవరి 25(జనంసాక్షి) :** ఓటు హక్కు మన అందరి బాధ్యత అని ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అంగన్వాడి, సిఏలు తాసిల్దార్ కార్యాలయం ముందు వేసిన రంగవల్లులు అలరించాయి అనంతరం నూతనంగా 18 సంవత్సరాలు నిండిన ఓటర్లకు ఓటు హక్కు పత్రాలను అందించారు. రంగవల్లులు వేసిన అంగన్వాడి, సీఏలకు ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జెసి రంగవల్లులు తిలకించిన అనంతరం మాట్లాడుతూ ఎన్నికలలో తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు. విధిగా వినియోగించుకోవాలని తమకు నచ్చిన నేతను ఎన్నుకునేందుకు ఓటు వజ్రాయుధంలా పనిచేస్తుందని రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేసే విధంగా ఉంటుందన్నారు. ప్రపంచ దేశాలలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారత దేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజలను చైతన్య పరిచి వారికి ఓటు విలువ పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, రెవెన్యూ సిబ్బంది నూతన ఓటర్ల తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాజకీయాలలో ప్రజాదరణ పొందిన నేతగా రాణించాలి

◆ ప్రతిపక్ష నాయకులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి ◆ రాజకీయాలు వ్యక్తిని బట్టి గెలుపు ఓటములు నిర్ణయిస్తారు ◆ మున్సిపల్ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



**సుల్తానాబాద్,జనవరి 25(జనంసాక్షి) :** రాజకీయ నాయకులు ప్రజాదరణ పొంది తిరిగి రాజకీయ నేతగా ఎదగాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు. శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవ చేస్తూ గుర్తింపు పొందాలన్నారు. డబ్బే ధ్యేయంగా కాకుండా సేవ రూపంలో రాజకీయ నాయకులు చలామణి అయితే తిరిగి వారిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సమస్యలను ఎప్పటికప్పుడు అధికార పక్షం వారిని ప్రశ్నించినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. రాజకీయాలు వివిధ రూపాలలో ఉంటాయని వ్యక్తిని బట్టి పార్టీని బట్టి ఎప్పటికీ మారుతూనే ఉంటాయని అన్నారు. తాను అధికారంలోకి రాకముందు నిత్యం ప్రజా సమస్యలపై గలమెత్తే వాడినని అలాంటి తత్వాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులకు ఎక్కువ విలువ ఉంటుందని అట్టి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు. చివరి సమావేశం కావడంతో బిరుదు రాజమల్లు విగ్రహ స్థలంతో పాటు నెహ్రూ విగ్రహం వద్ద వైకుంఠ పతి విగ్రహ స్థలాలకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే విజయరామరావుతోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లును మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లను శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశం ఎంపీడీవో దివ్య దర్శన్ రావుతో పాటు మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, కౌన్సిలర్లు కూకట్ల గోపి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, పారుపల్లి జ్ఞానేశ్వరి, పసిడ్ల మమత, అనుమాల అరుణ, నిషాద్ రఫీక్, చింతల సునీత, కో ఆప్షన్ సభ్యులు ఫాతిమా, రాధా, గొట్టం లక్ష్మి రేవల్లి తిరుపతి తదితరులతోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఎస్పీ నుండి ధర్మసమాజ్ పార్టీలో చేరిన ఆరేపల్లి జయకర్ బాబు



**సుల్తానాబాద్,జనవరి 25(జనంసాక్షి) :** బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు ఆరెపల్లి జయకర్ బాబు బి ఎస్ పికి రాజీనామా చేసి శనివారం ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో ధర్మసమాజ్ పార్టీలో చేరగా పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అంతేకాకుండా మండలంలోని ఐత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన న్యాతరి లచ్చయ్య బీఎస్పీకి రాజీనామా చేసి ధర్మసమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు ముఖేష్, పెద్దపల్లి పట్టణ ధర్మసమాజ్ నాయకులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయండి

◆ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత థామస్ మాదిగ

◆ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా తిప్పారపు లక్ష్మణ్ నియామకం



సుల్తానాబాద్,జనవరి 25(జనంసాక్షి) : ఏబిసిడి వర్గీకరణ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో వేల గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఐబి గెస్ట్ హౌస్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ సుల్తానాబాద్ మండలం నూతన అధ్యక్షునిగా మండలంలోని గ్రామానికి చెందిన ఇప్పారపు లక్ష్మణ్ నియామకం అయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బోయిని రంజిత్, కార్యదర్శిగా దాసరి సంపత్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంకనపల్లి లక్ష్మయ్య, న్యాతరి ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు ఎనగందుల నాంపల్లి, రాజేశం, శ్రీనివాస్, కొమురయ్య, ప్రవీణ్, మాణిక్ పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు దుస్తువులు పంపిణీ

గంగాధర.జనంసాక్షి.మండలంలోని మధురానగర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు శనివారం ఎంపిడిఓ దమ్మని రాము.ఎంపీవో జనార్ధన్ రెడ్డి.నూతన దుస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ సులోచన.సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి. మధురానగర్ గ్రామ పంచయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మిర్చి రైతును అభినందించిన శ్రీను బాబు



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజక వర్గం పరిధిలోని మహాదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి గ్రామ రైతు సబ్బని బాపు మిర్చి పంట అత్యదిగా దిగుబడి సాధించాడు. ఈ సందర్భంగా సదరు రైతు మిర్చి పంట చెను దగ్గర వెళ్లి దుద్దిల్ల శ్రీను బాబు రైతును శాలువాతో సత్కరించి అభినందించారు.

## ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న : ఎస్ఐ తిరుపతి



**వీణవంక, జనవరి 25 (జనంసాక్షి) :** వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి వాగులో నుండి జమ్మికుంట కు శనివారం అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ఇట్టి ఇసుక ట్రాక్టర్‌ను ఆపి ఇసుక తరలింపునకు అనుమతి పత్రాలు చూయించాలని అడిగారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో పట్టుకుని వీణవంక పోలీసస్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.ట్రాక్టర్ డ్రైవర్ ఏరుకొండ మోహన్ గౌడ్, పై కేసు నమోదు చేసిన్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.అనంతరం ఎస్ఐ తోట తిరుపతి మాట్లాడుతూ వీణవంక మండలంలో మండల పరిధి గల గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులను వేరే మండల వారు ఎవరైనా వీణవంక మండలంలో అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే చట్టరీత్యా చర్య తీసుకుంటానని ఎస్ఐ తోట తిరుపతి హెచ్చరించారు.

## మున్సిపల్‌లోని అవినీతి చిట్టా బయటకు తీస్తాం

**మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి, బిజెపి ఫ్లోర్ లీడర్ నరసింహారెడ్డి**

ఆర్మూర్, జనవరి 25 ( జనం సాక్షి): ఆర్మూర్ మున్సిపాలిటీలో గత ఐదు సంవత్సరాలలో జరిగిన అవినీతి, అక్రమాలను ఇకనుంచి బట్ట బయలు చేస్తామని మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, బిజెపి ఫ్లోర్ లీడర్ జీవి నరసింహారెడ్డి అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం విలేకరులతో వారు మాట్లాడారు. మున్సిపల్ లో అక్రమంగా ఇంటి నెంబర్లు కేటాయించి నామమాత్రంగా కమిషనర్ రద్దు చేసినట్లు ప్రకటించారన్నారు. మున్సిపల్ పరిధిలోని అనేక అక్రమాలను వెలికి తీసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. శనివారం జరిగిన సాధారణ సమావేశంలో 21, 24, 32 అజెండా అంశాలలో ఇంజనీరింగ్ విభాగంలో ఒకే పనులకు రూ. 91 లక్షలు కేటాయిస్తూ తీర్మానించారన్నారు. 21వ ఎజెండా అంశంలో ఇంజనీరింగ్ విభాగంలోని పనులకు రూ. 41 లక్షలు మంజూరుకు ప్రతిపాదించి ఆమోదం పొందారన్నారు. 24వ ఎజెండా లో ప్యానల్ బోర్డు మరమ్మతుకు రూ. 20 లక్షలు కేటాయించారన్నారు. 32వ ఎజెండా అంశంలో నీటి సరఫరా మెటీరియల్, లీకేజీ మెటీరియల్, కొత్త మోటర్లు, ప్యానల్ బోర్డు కొనుగోలుకు రూ. 30 లక్షలు కేటాయించారన్నారు. మున్సిపల్ కార్యాలయ పరిధిలో అక్రమ భవనాలతో పాటు అనుమతి లేని భవనాల విషయంలో అధికారులు వ్యవహారంపై నిలదీస్తామన్నారు. మున్సిపల్ లో అనేక అవినీతి, అక్రమాలు జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి పట్టించుకోలేదన్నారు. గత నాలుగు సంవత్సరాలలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మున్సిపల్ గురించి ఏనాడు పట్టించుకోలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, వినయ్ రెడ్డిలు ఒక్కటేనని విమర్శించారు. ఈ సమావేశంలో బిజెపి కౌన్సిలర్ సాయికుమార్, నాయకులు ఆకుల శ్రీనివాస్, సుంకరి రంగన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరు పిల్లల నిబంధనలను ఎత్తివేయాలని పిసిసి అధ్యక్షుడికి వినతి

ఆర్మూర్, జనవరి 25 ( జనం సాక్షి): స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయాలని కోరుతూ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ గాంధీ భవన్ లో కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో సీఎం చంద్రబాబు నాయుడు 1995 ఇద్దరు పిల్లల చట్టాన్ని ఎత్తివేయడం జరిగిందని పిసిసి దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరూ అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలని వారిని కోరారు. వినతికి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కలిసిన వారిలో 1995 ఇద్దరు పిల్లల నిబంధనల రద్దు కమిటీ అధ్యక్షుడు గాంధీ నాయక్, ప్రధాన కార్యదర్శి ఇట్టడి లింగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సదానందం కిరణ్ పలువురు ఉన్నారు.



## మున్సిపాలిటీ అభివృద్ధిలో మా వంతు కృషి చేశాం

**మున్సిపల్ చైర్మన్ వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్**



ఆర్మూర్, జనవరి 25 ( జనం సాక్షి): ఆర్మూర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించామని ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్ అన్నారు. ఆర్మూర్ మున్సిపాలిటీలో సాధారణ సర్వసభ్య సమావేశం విజయవంతంగా ముగిసినట్లు తెలిపారు. మున్సిపల్ సింహద్వారం ఏర్పాటు చేయడం,ప్లాస్టిక్ నివారణ,కొత్త బస్టాండ్ వద్ద డ్రైనేజీ నిర్మాణం, రైతు బజార్లో రెండు షెడ్లు,వర్షాల కారణంగా గుంతలమైన రోడ్ల నిర్మాణం,చెత్త సేకరణకు మూడు ఆటోలు,మున్సిపల్ సిబ్బందికి డ్రెస్ కోడ్, ఐడి కార్డులు ఏర్పాటు చేయడం, మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటు పడకుండా 36 వార్డులలో వార్డుల అభివృద్ధికి 10 లక్షల రూపాయలు ఎజెండా అంశంలో చేర్చామని వారన్నారు.మున్సిపల్ నూతన భవనానికి 16 కోట్ల నిధులు కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహాయ సహకారాలతో అతి త్వరలో పనులు జరుగుతాయన్నారు.మున్సిపల్ చైర్మన్ పది నెలల పదవి కాలంలో సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి, వైస్ చైర్మన్ షేక్ మున్నుకి, కౌన్సిల్ పాలకవర్గానికి, మున్సిపాలిటీ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి: ఎస్సై



పెద్ద కొడప్గల్ జనవరి 25 (జనం సాక్షి): పెద్ద కొడప్గల్ మండలంలోని అంజనీ గేటు వద్ద జాతీయ ప్రధాన 161 రహదారిపై ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారులు కచ్చితంగా అన్ని పత్రాలను కలిగి ఉండాలని, ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేనియెడల జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

## నార్సింగ్ బ్రాంచ్‌లో హుండాయ్ క్రెటా ఈవీ ఆవిష్కరణ



రాజేంద్రనగర్, జనవరి25 (జనం సాక్షి) : నార్సింగ్ మున్సిపాలిటీ హుండాయ్ క్రెటా ఇవి ని గండిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శనివారం నార్సింగ్ బ్రాంచ్ లో క్యాతం అశోక్ యాదవ్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మున్సిపాలిటీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, నాయకులు దద్దు ప్రవీణ్, రాము, జల్లి వెంకటేష్, సంస్థ జిఎం ఎ. నరేందర్, బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీరుస్తున్నందుకు సంతోషంగా ఉంది

**మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్**



రాజేంద్రనగర్ ,జనవరి25(జనం సాక్షి) : దశాబ్దాల క్రితం నుంచి నీటి సమస్యతో సతమత మవుతున్న బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నందుకు సంతోషంగా ఉందని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న అభివృద్ధి పనులు శుక్రవారం హిమాయత్ సాగర్ లో ఏర్పాటు చేస్తున్నటువంటి ఫిల్టర్ గ్రిడ్ పనులు పూర్తి అయ్యి హిమాయత్ సాగర్ నుండి ఫిల్టర్స్ కు వచ్చేటువంటి నీరుని ట్రయల్ రన్ తో పరిశీలించారు. మేయర్ గా గత 8 నెలల కిందట హిమాయత్ సాగర్ నీటిని కార్పొరేషన్ ప్రజలకు అందిస్తానని వాగ్దానాన్ని నిలపెట్టుకుని పూర్తి చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. కార్పొరేషన్ పరిధిలోని గంధం కూడా బండ్లగూడ జాగీర్, పీరం చెరువు, హైదర్ షాకోట్ ప్రజల కష్టాలు తీర్చాలనే సంకల్పంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, ఈ దాహార్తి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మైనార్టీ చైర్మన్ ఫయిం ప్రత్యేక చొరవతో రూ6.50 కోట్ల నిధులు రాబట్టారు. ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నందుకు కార్పొరేషన్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.తుది దశకు చేరుకున్న అభివృద్ధి పనులు చిన్న చిన్న పైప్ జాయింట్లు పనులు ఉన్నాయని అవన్నీ కూడా త్వరలోనే పూర్తయి హిమాయత్ సాగర్ నుండి ప్యూర్ అండ్ సేఫ్ వాటర్ ని కార్పొరేషన్ ప్రజలకు అందించబోతున్నామని మేయర్ తెలియజేశారు.

## మంచిరేవులలో రూ.4.50. కోట్లతో మల్టీపర్పస్ హాల్

**పరిశీలించిన నార్సింగ్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**



రాజేంద్రనగర్, జనవరి25 (జనంసాక్షి) : నార్సింగి మున్సిపాలిటీ ని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మంచిరేవులలో రూ.4.50కోట్లతో నిర్మితమవుతున్న మల్టీపర్పస్ హాల్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, జరుగుతున్న అభివృద్ధి పనులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ నరేష్, ఏఈ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సమావేశానికి తరలివెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు



నాగిరెడ్డిపేట, జనవరి 25 జనం సాక్షి : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సన్నాహక సమావేశానికి మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా ఉమ్మడి జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరై సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపుమేరకు నాగిరెడ్డిపేట్ మండల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున డప్పుల చప్పులతో జై మాదిగ అంటూ నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కుంటోల్ల యాదయ్య,మండల అధ్యక్షులు తోట సాయిలు,కర్రే బాగాని దావీదు,అక్కముల్ల సురేందర్,కుంటోల్ల రాజు, మిద్దింటి సామేల్,నల్లరవి, రాజుపేట సాయిలు,బంధంల అశోక్,లింగమొల్ల ఉషయ్య, పోసాని రాజయ్య,లక్ష్మణ్,బుర్రె ప్రవీణ్ తదితరులు తరలి వెళ్లారు.

## జాతియ ఓటర్ల దినోత్సవం



గాంధారి జనవరి 25 జనం సాక్షి : గాంధారిలో మండల పేట్ సంఘం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పేట సంగంలో జెడ్పిహెచ్ఎస్ విద్యార్థుల చే ర్యాలీ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని పెట్ సంఘం, గ్రామంలో ప్రధానోపాధ్యాయులు ,మరియు ఉపాధ్యాయులు ,విద్యార్థులు కలిసి ర్యాలీ చేశారు. బస్టాండ్ ప్రాంతంలో మానవహారం గా ఏర్పడి గ్రామంలోని ప్రజలకు ఓటర్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్లెడ్జ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## టీజీవిపి కామారెడ్డి జిల్లా కార్యదర్శిగా నవీన్ నియామకం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 24 (జనం సాక్షి) : కామారెడ్డి జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా భానుచందర్ ఆచార్య ఆదేశాల మేరకు కామారెడ్డి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా నవీన్ ను, నియమించడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసినటువంటి కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ అనిరుద్ రాజు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమాల్లో తెలంగాణ విద్యార్థి పరిషత్ కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు.తెలంగాణ విద్యార్థి పరిషత్ పూర్తిగా విద్యార్థుల పట్ల పోరాడే సంస్థగా పనిచేస్తుందని తెలిపారు.తెలంగాణ విద్యార్థి పరిషత్ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఏ యొక్క రాజకీయ పార్టీకి అనుబంధంగా లేని ఒకే ఒక్క విద్యార్థి సంఘం గా తెలంగాణ విద్యార్థి పరిషత్ అని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.సంస్థను బలోపేతం చేయాలి అని అలాగే ప్రతి కళాశాలలో కమిటీలు మండల కమిటీలు వేయాలని చెప్పి నియామక పత్రం అందజేయడం జరిగింది.